దేవాదుల ప్రాజెక్టు ద్వారా రిజర్వాయర్లను నింపాలి



సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి

నవతెలంగాణ-మద్దూరు : మద్దూరు మండలంలోని లద్నూరు రిజర్వాయర్ను నర్మెట మండలం వెల్దండ రిజర్వాయర్‌లను నింపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి మాట్లాడుతూ రిజర్వాయర్ నుంచి కాలువల ద్వారా మద్దూరు దూల్మిట్ట మండలాల్లోని చెరువులు కుంటలు నింపాలని అధికారులను డిమాండ్ చేశారు. వర్షాకాలం సగం అయిపోవస్తున్నప్పటికీ వర్షాలు సరిగా పడక బోరులు, బావులలో భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు పోసిననార్లు ఎండిపోతున్నాయని. రిజర్వాయర్ల కింద సుమారు 300 ఎకరాలు నాట్లు వేయకుండా ఉన్నారన్నారు. దీనితో రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నందున దేవాదుల అధికారులు వెంటనే స్పందించి రిజర్వాయర్లను నింపి వాటి ద్వారా చెరువులు, కుంటలను వెంటనే నింపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొండూరి ఎల్ల స్వామి, నాయకులు రాగుల రవి, కొమ్మ భాస్కర్, గిల్ల కుమార్, పాకల రాములు, తాడూరు సత్తయ్య, గుత్తి సిద్దులు, మనేపల్లి సుబాజీ, మానేపల్లి బాబు, చిలుక కిష్టయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న బస్సును ఢీకొన్న మరో బస్సు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ శివారులోని ఎన్‌హెచ్ 44 పై ఆగి ఉన్న బస్సును మరో బస్సు శనివారం అర్ధరాత్రి ఢీకొట్టింది. మేడ్చల్ డిపోకు చెందిన బస్సు సాంకేతిక లోపంతో జాతీయ రహదారిపై ఆగిపోయింది. ఈ బస్సును మేడ్చల్ డిపోకు చెందిన మెకానిక్‌లు అశోక్, రవి లు రిపేర్ చేస్తున్నారు. అదే సమయంలో కామారెడ్డి డిపోకు చెందిన డీలక్స్ బస్సు వేగంగా వచ్చి ఆగి ఉన్న బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సు రిపేర్ చేస్తున్న ఇద్దరు మెకానిక్ లకు గాయాలయ్యాయి. వారిద్దరిని చికిత్స నిమిత్తం పోలీసులు ఆసుపత్రికి తరలించారు. డీలక్స్ బస్సులో ప్రయాణికులు తక్కువగా ఉండడంతో పెనుప్రమాదం తప్పింది. రెండు బస్సులు ఢీకొనడంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్య రాకుండా క్లియర్ చేశామని తూప్రాన్ ఎస్సై శివానంద్ తెలిపారు.

వాయనాడ్ వరద బాధితులకు సీఐటీయూ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్



నవతెలంగాణ-నంగునూరు

ఇటీవల భారీ వర్షాలతో నష్టపోయిన కేరళ రాష్ట్రం వాయనాడ్ వరద బాధితులకి చేయూతనందించడానికి ఆదివారం మండల కేంద్రంలో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో అతి భారీ వర్షాలు కురిసి కేరళ రాష్ట్రంలోని వాయనాడ్ జిల్లాలో కొండ చర్యలు విరిగిపడి వందలాది మంది చనిపోయారని గుర్తు చేశారు. వారి కుటుంబాలకు చేయూతను అందించడానికి సీఐటీయూ అఖిల భారత కమిటీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు నిధి సేకరణ చేసి వారికి అందించనున్నామని తెలిపారు. బాధితుల కుటుంబాలకు భరోసా నింపేందుకు ప్రతి ఒక్కరు చేతనందించాలని షాప్ టు షాపు తిరిగి నిధి సేకరణ చేయడం జరిగిందన్నారు. వీటిని రాష్ట్ర కమిటీ ద్వారా అఖిల భారత కేంద్రం కేరళ రాష్ట్రంలోని వాయనాడ్ ప్రాంతానికి చెందిన వరద బాధితులకు ఈ నిధిని అందిస్తామన్నారు. ఈ నిధి కార్యక్రమానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు దేవులపల్లి రాజమౌళి, కనకయ్య, రవీందర్, బాలయ్య నర్సింహులు, శ్రీనివాస్, పర్శ రాములు, లక్ష్మయ్య నరసవ్వ కళవ్వ, లక్ష్మి, కనకవ్వ రాజ మల్లయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గంగమ్మ పండగ వేడుక

నవతెలంగాణ-రాయికోడ్



మండల పరిధిలోని మొరట్గా గ్రామంలో మత్స్యకారులు, ముదిరాజులు ఆదివారం గంగమ్మ పండగను ఘనంగా నిర్వహించారు. తెప్పెను తీసుకుని మంజీరా నదికి వెళ్లి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి.. తెప్పెను నదిలో వదిలారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గంగమ్మ తల్లి ఆశిస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. పాడి పంటలు సమృ ద్ధిగా పండాలని అమ్మ వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు, ముదిరాజులు, గ్రామస్తులు బాయికాడి మల్లయ్య, మాజీ ఎంపీటీసీ వీణా రాణి మహంకాళి,అంజి, జర్నప్ప, శాంతం, ఏ.అంజి, శ్రీను, గణపతి, ఏ.నర్సింలు, పి.నర్సింలు, అనిల్, కె.రాజు, కె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారున్ని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు



- **తిమ్మాపూర్లో ఘోర రోడ్డు ప్రమాదం**
- **వ్యక్తి అక్కడిక్కడే మృతి**
- **కల్వకుంట్ల గ్రామస్తుడిగా గుర్తింపు**
- **కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు**

నవతెలంగాణ - దుబ్బాక రూరల్

ముందు వెళ్తున్న కారుని తప్పించబోయి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ప్రైవేట్ ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో ద్విచక్ర వహనదారున్ని 100 మీటర్ల వరకు బస్సు ఈడ్చుకెళ్ళడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. ఆదివారం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ జాతీయ రహదారిపై (బెడ బుడగజంగాల వైకుంఠ ధామం వద్ద) ఈ ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిజాంపేట మండలం కల్వకుంట్ల గ్రామానికి చెందిన పురుషోత్తం (32) వృత్తిరీత్యా లేబర్ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆదివారం అమావాస్య కావడంతో పనికి సంబంధించి లెక్కలు చేసుకోడానికి ఉదయం సిద్దిపేట వెళ్లి సాయంత్రం తిరుగు ప్రయాణంలో తిమ్మాపూర్లో మెదక్ నుంచి సిద్దిపేట వెళ్తున్న మెదక్ డిపోకి చెందిన ప్రైవేట్ ఆర్టీసీ బస్సు (టీఎస్ 35 టీ 6899) ఢీకొట్టింది. దీంతో పురుషోత్తం అక్కడిక్కడే మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని దుబ్బాక ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఆర్టీసీ బస్సును డ్రైవర్ మధును స్టేషన్‌కు తరలించినట్లు దుబ్బాక పోలీసులు తెలిపారు.



మూడు గంటల్లోనే మిస్సింగ్ కేసును చేధించిన పోలీసులు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన ఇద్దరు ముస్లిం మైనర్ బాలికలు ఆదివారం ఇంట్లో ఎవరికి చెప్పకుండానే వెళ్లిపోవడంతో కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వారి ఫోన్ ట్రాక్ చేసి హుటాహుటిన వారు ఉన్న స్థలాన్ని కనుక్కొని వారిని పట్టుకుని కుటుంబ సభ్యులకు అప్పగించడంతో ఊపిరి పీల్చుకున్నారు. మూడు గంటల్లోనే మిస్సింగ్ కేసును చేదించిన పోలీసులను పలువురు అభినందించారు..

పడావుగా క్రీడా ప్రాంగణాలు

- ఆటల్లేవు...ఆట వస్తువుల్లేవు
- ఇక నుంచి ప్రభుత్వ స్కూల్స్‌లో రోజుకో గంట స్పోర్ట్ పీరియడ్
- విద్యాశాఖకు ఆదేశాలిస్తామంటూ అసెంబ్లీలో ప్రభుత్వ ప్రకటన
- బడుల్లో ఆట వస్తువులేవీ...పీఈటీ మాస్టర్లేరి
- పద్రాగస్టు, సెబ్బీజనవరికీ ఆటల పోటీల్లేని వైనం
- క్రీడా స్ఫూర్తిని విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తేవాలి: డీవైఎఫ్ఐ

"పాఠశాలల్లో ప్రతిరోజూ గంటపాటు క్రీడల పీరియడ్ ఉండేలా విద్యాశాఖకు ఆదేశాలిస్తాం. గ్రామాల్లోని క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తెచ్చి ఆగస్టు 15, జనవరి 26న ప్రభుత్వ పాఠశాలల్లో ఆటల పోటీలు నిర్వహిస్తాం" ఇదీ..! డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో చెప్పిన మాటలు.



డిప్యూటీ సీఎం చెప్పిన మాట ప్రకారం ఇక నుంచి రాష్ట్రంలో పడావుగా ఉన్న క్రీడా ప్రాంగణాలన్నీ ఆట స్థలాలుగా మారే ఛాన్స్ ఉంది. అలాగే ఇప్పటి వరకు ఆటలంటే పట్టించుకోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి రోజూ క్రీడల పీరియడ్ పెట్టనున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాల్లో ఆట వస్తువుల్లేవు... వాటిని సమకూర్చుకునేందుకు నిధుల్లేవు. అలాగే ఆటలాడించేందుకు అవసరమైన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ (పీఈటీ)ల్లేరు. క్రీడా ప్రాంగణ బోర్డులు తప్ప క్రీడా సామాగ్రిలేదు. అందుకు కావాల్సినవి సమకూరిస్తే తప్ప డిప్యూటీ సీఎం చెప్పిన మాటలు కార్యరూపం దాల్చవు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

గత ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంత క్రీడలు, క్రీడాకారుల్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి ఊరు, ప్రతి డివిజన్, వార్డుకో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో 19 వేల గ్రామాలు, 5 వేల వార్డుల్లో క్రీడా ప్రాంగణాలున్నాయి. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల్ని కేటాయించి క్రీడా ప్రాంగణ బోర్డు, ప్రభుత్వ స్థలంలో గ్రౌండ్ ఏర్పాటు చేసి క్రీడా కిట్స్ కూడా అందజేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఒక్కో డివిజన్‌కో 3, ఇతర కార్పొరేషన్ల డివిజన్‌కో 2, ఇతర మున్సిపాలిటీల్లో వార్డులో ఒకటి చొప్పున క్రీడా ప్రాంగణాలున్నాయి. రూ.2.50 లక్షల నుంచి 8 లక్షల వ్యయం నిధుల్ని ఖర్చు చేసి ఏర్పాటు చేశారు. సంగారెడ్డి జిల్లాలో 743, సిద్దిపేట జిల్లాలో 525, మెదక్ జిల్లాలో 469 క్రీడా ప్రాంగణాలున్నాయి. వీటితో పాటు 17 మున్సిపాలిటీల్లోనూ ప్రభుత్వ స్థలాలు అందుబాటులో ఉన్న వార్డుల్లో కూడా క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు.

పడావు పడ్డ క్రీడా ప్రాంగణాలు

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలన్నీ కూడా పచ్చిక బయళ్లతో పడావు పడి ఉన్నాయి. అనేక చోట్ల పంట పొలాల్లో రాళ్ళ, గుట్టల్లో, చెర్వుల్లో కొన్ని క్రీడా ప్రాంగణ బోర్డులు తగించారు. ఊర్లో ఉన్న ప్రాంగణాల నిర్వహణ లేక, ఆడుకునేందుకు వీలుగా లేకపోవడంతో వాటిని కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. చాలా చోట్ల తాగుడు కేంద్రాలుగా జూదరుల అడ్డాగా మారాయి. ఇంకొన్ని చోట చెత్తడంపింగ్ యార్డ్‌గా మారాయి. కొన్ని చోట్ల విలువైన స్థలం కావడంతో కొందరు కబ్జా చేసి బోర్డుల్ని పీకేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఏ ఒక్క క్రీడా ప్రాంగణంలో కూడా ఆటలాడుతున్న పరిస్థితి లేదు.

వనరులు...వసతులు కల్పించాలి

క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తెస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే వాటి నిర్వహణకు అవసరమైన వనరులు, వసతుల్ని కల్పించేందుకు నిధులివ్వకపోతే ప్రయోజనముండదు. ప్రతి ప్లేగ్రౌండ్‌లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, సింగిల్‌బార్, డబుల్‌బార్, షాట్‌పుట్, లాంగ్‌జంఫ్‌తో పాటు వాకింగ్, రన్నింగ్, ట్రాక్స్ ఏర్పాటు చేయాలి. అన్ని రకాల క్రీడలు ఆడేందుకు వీలుంటది. అలాగే యువత కోసం జిమ్, స్పోర్ట్స్ ఎక్విప్‌మెంట్‌తో పాటు 12 రకాల క్రీడా సామాగ్రి, టీ షర్ట్స్ అందజేయాలి. అందుకు అవసరమైన నిధులు కేటాయించాలి. అలాగే క్రీడా ప్రాంగణాల నిర్వహణ బాధ్యతను చూసే ఏర్పాట్లు చేయాలి. గ్రామాల్లోని యువజన సంఘాలు, క్రీడాకారులతో కమిటీలు వేయాలి.

ప్రతి రోజూ క్రీడా పీరియడ్

పాఠశాలల్లో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని శాసన మండలిలో జరిగిన చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమాధానం ఇస్తూ ప్రతి రోజూ గంట పాటు క్రీడల పీరియడ్ ఉండేలా విద్యా శాఖను ఆదేశిస్తామని చెప్పారు. వాస్తవంగా గతంలో ఒక పీరియడ్ క్రీడల కోసం ఉండేది. కబడ్డీ, వాలీబాల్, రింగ్‌బాల్, ఖోఖో, టెన్నిస్, క్యారమ్ వంటి ఆటలు ఆడుకునేది. అనేక మంది విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే రాణించి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా ఎదిగేది. కొంత కాలంగా పాఠశాలంటే పాఠ్యపుస్తకాలతో కుస్తీ పట్టి బట్టీ చదవులు చదవడమే పరమావధిగా మారిపోయింది. దీంతో క్రీడలకు ప్రాధాన్యతలేకుండా పోయింది. మట్టిలో మాణిక్యాలను ప్రోత్సహించాల్సిన పాఠశాల మళ్లీ ఆ ప్రతయ్నానికి పూనుకునేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. అలాగే ఆగస్టు 15, జనవరి 26 సందర్భంగా పాఠశాలల్లో ఆటల పోటీలు పెట్టేది. అవి కూడా జాడలేకుండా పోయాయి. ఇక నుంచి రెగ్యులర్‌గా పోటీలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయం.

ఆట వస్తువులు, పీఈటీల కొరత

పాఠశాలల్లో క్రీడా పీరియడ్స్ పెడితే అందుకు కావాల్సిన ఆట వస్తువులుండాలి. గతంలో ఆటవస్తువుల కోసం కింద పాఠశాలలకు ఫండ్ ఇచ్చేది. ఇప్పుడు ఏలాంటి ఫండ్స్ ఇస్తలేరు. ఆటల కోసం పీరియడ్ పెట్టి వదిలేస్తే విద్యార్థులు ఆటలు ఆడుకోలేరు. వారికి కావాల్సిన క్రీడా సామాగ్రి ఉండాలి. అలాగే పాఠ్యాంశాలు భోదించే టీచర్లతో పాటు ఆటాడించేందుకు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ కూడా ఉండాలి. డీఎస్సీ ఖాళీల ప్రకటనలో ఉమ్మడి మెదక్ జిల్లాలో కేవలం 15 పీఈటీ పోస్టుల్ని భర్తీమే భర్తి చేయనున్నట్లు ప్రకటించారు. కానీ..! ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వందలాది స్కూల్స్‌లో పీఈటీ పోస్టులు ఖాళీలున్నాయి. ప్రతి స్కూల్స్‌కు ఒక పీఈటీ ఉండేలా చూడాలి.

క్రీడలను ప్రోత్సహించాలి

అనిల్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తేవాలి. గ్రామీణ, పట్టణ ప్రాంత క్రీడాకారుల్ని ప్రోత్సహించాలి. అందుకు కావాల్సిన స్పోర్ట్స్ సామాగ్రి, అవసరమైన నిధుల్ని కేటాయించాలి. పడావు పడ్డ క్రీడా ప్రాంగణాలను వెంటనే వినియోగంలోకి తేవాలి. యువజన సంఘాలు, క్రీడాకారుల్ని సమన్వయం చేసేందుకు గ్రామ స్థాయిలో కమిటీలు వేయాలి.

కేరళ వరద బాధితులకు అండగా నిలవండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి. జయరాజ్

పార్టీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ



నవతెలంగాణ-సంగారెడ్డి

కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగి పడడంతో.. పోటెత్తిన వరదల్లో తీవ్రంగా నష్టపోయిన అక్కడి ప్రజలను ఆదుకోవాలని, కేరళ వరద బాధితులకు అండగా ఉండాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.జయరాజ్ కోరారు. పార్టీ ఆధ్వర్యంలో స్థానిక న్యూ బస్టాండ్ దగ్గర ఆదివారం షాప్ టు షాపు విరాళా లు సేకరి ంచారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగి పడడంతో.. వరదలు సంభవించి తీవ్రంగా ప్రాణనష్టం, ఆర్థిక నష్టం జరిగిందన్నారు. గ్రామాలకు గ్రామాలే తుడుచుకపె ట్టుకపోయాయన్నారు. వారి కుటుంబాలకు ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆ రాష్ట్రం పైన వివక్ష చూపుతున్న దన్నారు. వరదలు వచ్చి ఇబ్బంది పడుతున్న రాష్ట్రాన్ని ఆదుకోకుండా కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. వరదల్లో నష్టపోయిన ఆ రాష్ట్రాన్ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా విరివిగా విరాళాలు ఇచ్చి కేరళ రాష్ట్రాన్ని ఆదుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాణిక్యం, నాయకులు యాదగిరి, అశోక్, శివ అనిల్, దత్తు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌లో పరిశ్రమలు స్థాపించాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ.. నారాయణఖేడ్ ప్రాంతంలో పరిశ్రమలు లేకపోవడంతో చదువుకున్న ప్రతీ నిరుద్యోగి సంగారెడ్డి, పటాన్చెరు, హైదరాబాద్‌కు వలస వెళ్లి పరిశ్రమల్లో పనిచేస్తున్నారన్నారు. స్థానికంగా అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే, ఎంపీ ఉన్నప్ప టికీ పరిశ్రమల కోసం ఏమాత్రం అసెంబ్లీలో, పార్లమెం టులో మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధి కావాలంటే పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. అలాగే నారాయణ ఖేడ్ నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి రహదారులు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి ప్రతీ గ్రామానికి రహదారులు నిర్మించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాకముందు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పినా.. పాలకవర్గం దాని మీద చర్చించకపోవడం దారుణమన్నారు. వెంటనే నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. లేని యెడల ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.

డీవైఎఫ్ఐ ఖేడ్‌డివిజన్ కమిటీ ఎన్నిక..

డీవైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులుగా శ్రీనివాస్, కార్యదర్శిగా మైపాల్, ఉపాధ్యక్షులుగా సతీష్, సహాయ కార్యదర్శిగా ప్రశాంత్, ప్రవీణ్, కమిటీ సభ్యులుగా స్వరాజ్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి మైపాల్ మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో సంఘం బాధ్యతలు అప్పజెప్పి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం.. యువకుల సమస్యలు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

స్వచ్ఛదనం-పచ్చ దనంను జయప్రదం చేయాలి

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5వ తేది నుంచి 9వ తేది వరకు నిర్వహించే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని మున్సిపల్‌తో పాటు, అన్ని గ్రామాల్లో చెత్తను తొలగించి, మొక్కలు నాటాలన్నారు. అధికారులు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, త్రాగునీరు కలుషితం కాకుండా, మురుగు ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకంతో వచ్చే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. ప్రజా ప్రతినిధులతో పాటు, యువజన స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. వన మహోత్సవం ద్వారా ఖాళీ స్థలంలో మొక్కలు నాటాలన్నారు. మానవ మనుగడకు పర్యావరణమే కీలకమని, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి స్వచ్ఛదనం పచ్చదనం దోహదపడుతుందని మంత్రి అన్నారు అనంతరం హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్నేహితుల దినోత్సవం సందర్భంగా కౌన్సిలర్లు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, పీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి, కౌన్సిలర్ చిత్తారి పద్మ, హుస్నాబాద్ మండల అధ్యక్షులు బంక చందు, పక్కన పేట మండల అధ్యక్షుడు జంగంపల్లి ఐలయ్య ముత్యాల సంజీవరెడ్డి, కాశబోయిన రవి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేరుకే క్రీడా ప్రాంగణాలు..

- **పిచ్చి మొక్కలతో నిండిపోయిన గ్రౌండ్**
- **వెంటనే అందుబాటులోకి తీసుకురావాలి**
- **బస్తీబాటలో సీపీఐ(ఎం) నాయకులు**



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని క్రీడా ప్రాంగణాలు కేవలం పేరుకు మాత్రమే ఉన్నాయని.. గ్రౌండ్ మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోయిందని సీపీఐ(ఎం) జహీరాబాద్ టౌన్-1 శాఖ కార్యదర్శి సలీ మొద్దీన్ అన్నారు. ఆదివారం 7వ రోజు సీపీఐ(ఎం) బస్తీబాటలో భాగంగా మాణిక్ ప్రభు వీధిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని ఉన్న క్రీడా ప్రాంగణాల్లో ఆట వస్తువులు ఉంచాలన్నారు. పిచ్చి మొక్కలతో నిండిన వాటిల్లో వెంటనే శుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. లేని యెడల ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో పార్టీ నాయకులు బక్కన్న, నరేష్, కాలని వాసులు మహేష్‌పాల్గొన్నారు.

అందుబాటులో ఇండ్ల స్థలాలు కల్పించడమే వైభవ్ టౌన్షిప్ లక్ష్యం



నవతెలంగాణ-జహీరాబాద్

అందరికీ అందుబాటులో ఇండ్ల స్థలాలు కల్పించడమే వైభవ్ టౌన్షిప్ లక్ష్యమని ఆ సంస్థ ఎం.డి సంపత్ కుమార్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని రంజోల్‌లో వైభవ్ టౌన్షిప్‌ను ఆదివారం ప్రారంభించి.. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో తమ సంస్థ ఆధ్వర్యంలో అనేక ప్రాంతాల్లో లేఔట్‌లను ఏర్పాటు చేసి.. సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ధరలతో ప్లాట్లను విక్రయిస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో జహీరాబాద్ పెద్ద పారిశ్రామిక కేంద్రంగా మారబోతుందని.. కాబట్టి భూములను కొనుగోలు చేయాలనుకునేవారికి ఇది సువర్ణ అవకాశం అన్నారు. ఈ ప్రాంతంలో భూమి కొనుగోలు చేసి పెడితే.. రెండెండ్లలో రెండితలు అవడం ఖాయమన్నారు. జాతీయ రహదారికి కూతవేటు దూరంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో వైభవ్ టౌన్షిప్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం నుండి అన్ని రకాల అనుమతులు తీసుకొని ప్లాట్లను విక్రయిస్తున్నట్లు చెప్పారు. తమ వెంచర్ను ఒకవైపు అభివృద్ధి చేస్తుంటే మరోవైపు ప్లాట్లను కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని.. తమ సంస్థ పట్ల చూపుతున్న ఆదరణకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూయజమాని భాస్కర్ రావు సుజాత, వైభవ్ డైరెక్టర్స్, సురేందర్, బొమ్మ దేశెట్టి పాటిల్, పవన్, భూపాల్ రెడ్డి, విజయ్, రాఘవరెడ్డి, పట్టణ పుర ప్రముఖులు తిరుమలేష్ మాన్యల్ ,సంజు సెట్, భాస్కర్ యాదవ్, మహమ్మద్ బాసిత్, భాస్కర్, రామ్ రెడ్డి, శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-కొండాపూర్



రవాణరంగ కార్మికులకు తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాలు చేయాలని పబ్లిక్ ప్రయివేటు రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ (ఏఐఆర్టిడబ్ల్యుఎఫ్) జిల్లా నాయకులు బాబురావు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని మల్కాపూర్ చౌరస్తాలో ఆదివారం నిర్వహించిన రవాణా రంగ కార్మికుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. భారతీయ న్యాయ సహిత చట్టం సెక్షన్ 106(1)ను రద్దు చేయాలన్నారు. రవాణా రంగ కార్మికులకు ఈ అసెంబ్లీ సమావేశా ల్లోనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఫ్రీ బస్సు వల్ల ఆటో, టాటా ఏసీ కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. ఆటోపై టాప్ నెంబర్లు లేవు అనే పేరుతో ట్రాఫిక్ పోలీసులు చలాన్‌లు విధిస్తుండడంతో ఆటో కార్మికులు ఇబ్బంది పడుత న్నారన్నారు. ఇటువంటి చర్యలు ఆపాలని కోరారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న 50 లక్షల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కమిషన్ లేకుండా ప్రభుత్వమే కేరళ తరహా రవాణా రంగం కార్మిక ులకు యాప్ తీసుకురావాలని, డిజిల్, పెట్రోల్ ఇన్సూరెన్స్, ఫిట్నెస్ ధరలు తగ్గించాలన్నారు. ఆటో డ్రైవర్లకు రూ.12,000 చెల్లిస్తామన్న హామీని నిలబెట్టుకోవాలన్నా రు.ఈ కార్యక్రమంలో మోటర్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ నాయకులు ఫారుక్, అంజనేయులు,చిరంజీవి, శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ బోనాల పండుగకు హాజరైన నర్సారెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్‌లో ఆదివారం జరిగిన ముత్యాలమ్మ బోనాల పండుగకు ముఖ్యఅతిథిగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, మాజీ సర్పంచ్ చిట్టి మల్ల శివమ్మ, కౌన్సిలర్లు రవీంద్ర గుప్తా, మామిడి వెంకటేశం, ఉమా సత్య లింగం, శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ నాయకులు నాగరాజుగౌడ్, అనిల్, ఉమర్, చక్రవర్తి, సిద్దిరాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
2
సంగారెడ్డి
సోమవారం | 05 ఆగస్టు 2024 | www.navatelangana.com

శిథిలావస్థలో ఇల్లు.. ఆదుకోవాలని బాధితుడి వేడుకోలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని కల్వకుంటలో నివాసముండే ప్రవీణ్ ఓ ప్రయివేటు కంపెనీ లో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తు న్నాడు. కాగా ఆయనకు సంబంధించిన ఇల్లు శిథిలా వస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. వర్షం కురిసిన ప్రతీసారి.. నీళ్లు కురుస్తుండడంతో నానా అవస్థలు పడుతున్నారు. ఇంటి పైకప్పు పై కవర్ కప్పినా.. మట్టి గోడలు కావ డంతో నీటికి తడిసి మట్టి కూడా పడు తున్నది. దాంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని బిక్కు బిక్కుమంటూ ఆ కుటుంబం కాలం వెళ్లదీ స్తున్నారు. కొత్త ఇంటిని నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేకపోవడంతో భయం గుప్పిట్లోనే అదే ఇంటిలో ఉంటు న్నారు. ప్రభుత్వం స్పందించి.. నూతన ఇంటి నిర్మాణం కోసం రుణం ఇవ్వాలని ప్రవీణ్ కోరుతున్నాడు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రెండ్‌షిప్ డే సంబురాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

లయన్ జార్జ్ మాథ్యూ అధ్యక్షతన లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ్ ఆధ్వర్యంలో రుద్రారం కిరణ్‌గౌడ్ దాతృత్వంతో ఫ్రెండ్షిప్ డేను జెఎస్ఆర్ పోతిరెడ్డిపల్లిలో ఆదివారంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ చైర్మెన్ పిలిగుండ్ల రాములు గౌడ్ హాజరై మాట్లాడుతూ.. ప్రపంచంలో స్నేహానికి మించినది ఏదీ లేదన్నారు. ఆత్మీయ సమావేశంలో లయన్ సభ్యుల, ఆత్మీయ మిత్రులతో తీయని పలకరింపులతో ఆనంద వాతావరణముల మధ్య స్నేహితుల దినోత్సవం జరిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మెన్ శంకరీ విజేందర్‌రెడ్డి, జోన్ చైర్మెన్ మంగళపర్తి వెంకటేశం, హనుమంత్ గౌడ్, కార్యదర్శి నాయికోటి రామప్ప, కోశాధికారి కృష్ణ,సభ్యులు రజనీ కాంత్, జి.వెంకన్న, సునిల్ కుమార్, లాడే మల్లేశం, మణిక్రావు, బస్వరాజు,శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మెన్‌ను సన్మానించిన వంశీయాదవ్

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా ప్రముఖ న్యాయవాది, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మెన్ పి.సంజయ్ కుమార్‌ను హైదరాబాదులోని ఆయన నివాసంలో కాంగ్రెస్ నాయకులు వంశీ యాదవ్ సన్మానించారు. ఈ సందర్భంగా వంశి యాదవ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మెన్‌గా సంజయ్‌ని నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. వైస్ చైర్మెన్ నియామకానికి సహకరించిన రాహుల్ గాంధీకి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి

స్నేహితుల దినోత్సవం సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో పట్టణంలోని దివ్యదిశ పిల్లలతో కలిసి ఒకరికొకరు ఫ్రెండ్ షిప్ బ్యాండ్స్ కట్టుకొని కేక్ కట్ చేసి స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు రాహుల్ మాట్లాడుతూ.. ఆపదలో నేను ఉన్నా అంటూ భరోసా కల్పిస్తూ, పరస్పరం తోడుగా ఉండాలని కోరుకునేది స్నేహితులు మాత్రమే అన్నారు. సమ సమాజం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, పరుల కోసం పాటు పడేలా స్నేహం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గణేష్, రాహుల్ పాటిల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-జిన్నారం

టీపీసీసీ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ ఆదేశాలతో జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్ నేతృత్వంలో జిల్లా స్థాయి సోషల్ మీడియా ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాల మీద చర్చ జరిగినట్టు జిన్నారం మండల సోషల్ మీడియా సమన్వయకర్త విష్ణుమూర్తి తెలిపారు. ఈ సమావేశంలో టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శులు మహేష్ కుమార్ యాదవ్, మహమ్మద్ ఆబిద్ అలీ, జహీరాబాద్ అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మొహ్మద్ షాకిర్ అలీ,అసెంబ్లీ సోషల్ మీడియా సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు.



దళితులను విచ్ఛిన్నం చేసే కుట్రను.. తరిమికొట్టాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

వర్గీకరణ పేరుతో దళితులను విచ్ఛిన్నం చేయాలనే మనువాదుల కుట్రలను తరిమికొట్టాలని పలువురు మాల సోదరులు పిలుపునిచ్చారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మాలల ఐక్య వేదిక సమావేశంలో వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ పేరుతో దళితులను విచ్ఛిన్నం చేయాలనుకోవడం సరికాదన్నారు. ఇది కేవలం భవిష్యత్తులో రాజ్యాంగం తీసివేసే కుట్రలో భాగంగా ఉన్నదన్నారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ఇటీవలే ఇచ్చిన తీర్పు.. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు భంగం కలిగించేలా ఉన్నదన్నారు. ఆర్టికల్ 341కి విరుద్ధంగా రాజకీయ ప్రమేయం ఉండేలా ఉందని, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా ఉందన్నారు. ఈ క్రమంలో రేపు(మంగళవారం) మాల సోదరులతో స్థానిక అంబేద్కర్ భవనం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల సోదరులు బీమ్ సేన, కోటారి నర్సింలు, దేవరాజు, శ్రీనివాస్, పండారి, రాఘు, గౌతం, మేహన్, గణేష్, సంజయ్ రామ్, బస్వరాజ్, శంకర్, సిద్ధు, నారాయ,జై బీమ్, సురేష్, సంతోష్, నర్సింలు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం - పచ్ఛదనం

నేటి నుంచే ప్రారంభం

- గ్రామాల్లో ఐదు రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు
- స్వచ్ఛదనంతో పాటు పచ్ఛదనాన్ని పెంచడమే కార్యక్రమ లక్ష్యం



నవతెలంగాణ-ఝరాసంగం

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పచ్ఛదనాన్ని పెంపొందించడం ద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి నేటి నుంచి (05.08.2024-09.08.2024) శుక్రవారం వరకు స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. అందుకోసం ప్రతీరోజు గ్రామాల్లో క్రమ పద్ధతిలో పరిశుభ్రత చేపట్టుట, గృహస్థాయి, కమ్యూనిటీ స్థాయిలో మొక్కలు నాటుటకు నిరంతర ప్రాతిపదికన ప్రణాళిక బద్ధంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తగు సూచనలు జారీ చేసింది.

ఐదు రోజులు.. ఐదు కార్యక్రమాలు...

మొదటిరోజు 5వ తేదీన:

స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, స్వయం సహాయక బృందాలు, యువజన సంఘాలు, గ్రామపంచాయతీ కమిటీతో సమావేశం నిర్వహించి గ్రామాలలో ర్యాలీ నిర్వహించి స్వచ్ఛదనం పచ్ఛదనం పై ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉంటుంది.

రెండో రోజు 6వ తేదీన :

తాగునీరు, వర్షపు నీటి సంరక్షణ కు చర్యలు తీసుకుని అన్ని తాగునీటి వనరులను శుభ్రం చేయించాలి. గ్రామ పంచాయతీ పరిధిలోని ఆవాసాలు,బలహీనవర్గాల కాలనీలను సందర్శించి అక్కడ తాగనీటి పరిస్థితి గురించి తెలుసుకోవాలి. ప్రతిరోజు క్లోరినేషన్ చేయించాలి.

మూడోరోజు 7వ తేదీన :

మురుగు కాలువలు, నీరు నిలిచిన ప్రాంతాలు గుంతలు నింపడం.ముఖ్యంగా మురుగు కాలువలలో పోటికలు తీయించి వర్షపు నీటితో నిండి ఉన్న గుంతల నుండి నీరు ప్రవహించే విధంగా శుభ్రపరుచుకోవాలి. కాలనీలో నీరు నిలిచిపోయే అవకాశం ఉన్న ప్రాంతాల్లో మొరం పోయించి నీటి నిల్వ ఉండకుండా చేయాలి. రోడ్లపై గుంతలను వెట్ మిక్స్ మేకడంతో నింపి రోడ్డుకానుగ మార్చాలి. ఓహెచ్ఆర్ఎస్‌లు, ట్యాంకులు చేతిపంపుల దగ్గర నిలిచిపోయిన నీటిని నిల్వ ఉండకుండా కాలువల చివరి పాయింట్ల దగ్గర కమ్యూనిటీ ఇంకుడు గుంతల ను ఏర్పాటు చేయాలి.

నాల్గో రోజు 8వ తేదీన :

ఆరోగ్యం వీధి కుక్కల బెడద పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు అన్ని గ్రామాలలో ఫీవర్ సర్వే నిర్వహించి ఏ ప్రాంతంలోనైనా జ్వరాలు నమోదైతే ఇంటెన్సీ, క్లినిక్ యాంటీ లార్వల్, ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుంది. అంతేకాకుండా స్వయం సహాయక బృందాలు ఆశ వర్కర్లు ఆరోగ్య కార్యకర్తల సమన్వయంతో సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా పై తీసుకోవాల్సిన నివారణ చర్యతో ప్రతి పాఠశాలలో ఐఇసి క్యాంపెయిన్ నిర్వహించాలి. గ్రామపంచాయతీ సమీపంలోని వాటర్ ట్యాంకుల్లో గంబుసియా చేపలను వదలాలి. పశుసంవర్ధక శాఖ వారి సమన్వయంతో గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు కుక్కల సర్వే చేపట్టి క్రూరమైన స్వభావం గల కుక్కలను మనుషలపై దాడి చేసే అవకాశం ఉన్న పిచ్చి కుక్కలను గుర్తించి స్టెరిలైజ్ చేయడానికి ఆ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి.

ఐదో రోజు 9వ తేదీన :

ప్రభుత్వ స్థలాలు బహిరంగ ప్రదేశాల పరిశుభ్రత. గ్రామపంచాయతీల్లో అన్ని కుటుంబాలు శుక్రవారం డ్రై డేగా పాటించి ఇంటి ఆవరణలో నిలిచిపోయిన నీటిని తొలగించాలి. అంతే కాకుండా అన్ని కార్యాలయాల్లో దీన్ని పాటించాల్సి ఉంటుంది. దోమలు ఉత్పత్తి ప్రాంతాల నిర్మూలన కొరకు స్క్రాప్ షాపులు టైర్ పంచర్ షాపులను తనిఖీలు నిర్వహించి తగు సూచనలు చేయాలి.

గ్రామపంచాయతీలలో పరిశుభ్రత, పచ్ఛదనం పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలను నిరంతరాయంగా నిర్వహించి నెలలో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛదనం పచ్ఛదనం దినోత్సవంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఈ సూచనలన్నీ పాటించేవిధంగా డీఎల్‌పిఓ, ఎంపీడీవో, మండల పంచాయతీ అధికారులు పర్యవేక్షించనున్నారు.

నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటాం



ప్రభుత్వ ఆదేశానుసారం స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమంపై ఆయా శాఖ అధికారులతోసమీక్ష నిర్వహించి అధికారులను అప్రమత్తం చేశాం. వీధి కుక్కలను బెడదను నివారించడం చాలా ఖర్చుతో కూడుకున్న పని. ప్రస్తుతం పంచాయతీల్లో నిధులు లేవు. ఒక్క కుక్కను పట్టడానికి 500 వరకు డిమాండ్ చేస్తున్నారు. మేజర్ గ్రామాలలో ఈ సమస్య చాలా ఉందని గుర్తించాం. ఈ కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

- సుధాకర్, ఎంపీడీవో ఝరాసంగం

సమస్యల్లేని డివిజన్‌గా మార్చడమే లక్ష్యం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు ఎక్కడికక్కడ చర్యలు చేపడుతున్నామని.. జహీరాబాద్‌ను సమస్యల్లేని డివిజన్‌గా మార్చడమే లక్ష్యమని ఆర్డీఓ(డివిజనల్ అధికారి) రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని జహీరాబాద్, ఝరాసంగం, రాయికోడ్, కోహిర్, న్యాల్కల్, మొగుడంపల్లి మండలాల్లోని రెవెన్యూ కార్యాలయాల్లో భూవివాదాలకు సంబంధించిన సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపడుతు న్నామన్నారు. 6400 ధరణి సమస్యలు రాగా అందులో 5000 పై చిలుకు సమస్యలను పరిష్కరించినట్టు తెలిపారు. ప్రధానంగా డీఎస్ పెండింగ్ సర్వేనెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు రాలేదని, సర్వేలాంటి సమస్యలు అధికంగా ఉన్నాయ న్నారు. కోర్టు కేసులకు సంబంధించిన సమస్యలను 700 పరిష్కరించినట్టు తెలిపారు. కోర్టుల నుంచి వచ్చిన జడ్జిమెం ట్ల ఆధారంగా రికార్డుల మార్పిడి చేయడం జరిగిందన్నారు. రికార్డుల మార్పిడి జరగకపోవడంతో మూడేండ్ల నుంచి అనేక మంది రైతులు తమ పొలాల సర్వే నంబర్లు బ్లాక్ లిస్టులో ఉండడంతో భూములను క్రయవిక్రయాలు చేసుకోలేకపోయారన్నారు. బ్యాంకుల నుంచి రుణాలు కూడా పొందలేకపోయారన్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలన్నీ తక్షణమే పరిష్కరించి.. రైతులకు ప్రజలకు మేలుచేకూరే విధంగా చర్యలు చేపట్టడమే అంతిమ లక్ష్యం గా పనిచేస్తున్నామన్నారు. జిల్లా ఉన్నతాధికారులు చేస్తున్న సూచనలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవడంతోపాటు తమ కిందిత సిబ్బందిని కూడా సమస్యలన్నింటినీ ఏ విధంగా పరిష్కరించాలో ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నామన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో భూముల రేట్లు పెరగడంతో కుటుంబ తగాదాల కారణంగా ఎక్కువ కేసులు వస్తున్నాయన్నారు.

నిరుపేదలకు ఆపన్నహస్తం 'సీఎం సహాయ నిధి'

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

179 మంది లబ్ధిదారులకు రూ.63.28లక్షల చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-పటాన్‌చెరు

నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపన్న హస్తంగా నిలుస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, డివిజన్లకు సంబంధించిన 179 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.63 లక్షల 28 వేల రూపాయల విలువైన చెక్కులను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం కాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, జిన్నారం మాజీ జెడ్పీటీసీ కోలన్ బాల్‌రెడ్డి, నాయకులు ప్రమోద్ గౌడ్, ఐలేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కేతకి ఆలయానికి పోటెత్తిన భక్తులు



నవతెలంగాణ-ఝరాసంగం

అష్ట తీర్థాలకు నిలయమైన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం అమావాస్య కావడంతో ఉదయం నాలుగు గంటల నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, మహా మంగళహారతి వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయంలో నిర్వహించారు. భక్తులు ఉదయం నుండే రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి అమృత గుండంలో స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. దైవదర్శనానికి సుమారు మూడు గంటల సమయం పట్టిందని భక్తులు పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ పరిసరాల్లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో శశిధర్ పేర్కొన్నారు.



ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు..

దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర ఆలయం, మండల పరిధిలోని బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమం, మాచ్నూర్ గ్రామంలోని రామలింగేశ్వర ఆలయంలో ఆదివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి దంప తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకు న్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, నాయకులు తదితరులు ఉన్నారు.

విద్యారంగ అభివృద్ధికి కృషి చేద్దాం



నవతెలంగాణ-సంగారెడ్డి

'విద్యారంగ అభివృద్ధికి కృషి చేద్దాం' అని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ సాబెర్ అలీ పిలుపునిచ్చారు. స్టేట్ టీచర్స్ యూనియన్ సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలో వివిధ సబ్జెక్టుల్లో ప్రమోషన్ పొందిన ఎస్టీయూ కుటుంబ సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని ఎస్టీయూ భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు సయ్యద్ సాబెర్ అలీ పాల్గొని మాట్లాడుతూ.. ఉపాధ్యాయ హక్కులకై ఏర్పడిన ఎస్టీయూ సమస్య పై పోరాడుతూ.. విద్యారంగాన్ని రక్షించుకుంటూ ఉపాధ్యాయులకు మార్గ నిర్దేశం చేస్తూ ముందుకు వెళ్తున్నదన్నారు. తొమ్మిదేండ్లు పోరాడి ప్రమోషన్లను సాధించుకున్నట్టు చెప్పారు. ప్రమోషన్ పొందిన ఎస్టీయూ కుటుంబ ఉపాధ్యాయులను సన్మానించారు. జిల్లాలో దాదాపు 900 మంది ఉపాధ్యాయులకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా, స్కూల్ అసిస్టెంట్‌గా, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్లుగా ప్రమోషన్లు ఇప్పించిన ఘనత ఎస్టీయూకే దక్కుతుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ.. భారత దేశ చరిత్రలోనే మొట్టమొదటి ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ అని.. 78 ఏండ్ల చరిత్ర గల సంఘం ఎందరో మహోన్నత వ్యక్తులను సమాజానికి అందించిందని అలాంటి వారిలో తెలంగాణ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఒకరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఎంఏ హఫీజ్, జీవన్ రాథోడ్, జిల్లా హార్దిక కార్యదర్శి రమణకుమార్, ఎస్టీయూ నాయకులు సుందర్రావు, గోపాల్, ఖయ్యూం, నరసింహారాజు, శ్రీనివాస్, కాశీరాం, రామారావు, సోహెల్, ఖలీల్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సురేష్ , యాదగిరి, జాఫర్, సీనియర్ నాయకులు ఈశ్వర్ ప్రసాద్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలతో సతమతం

- స్కావెంజర్స్ లేక పాఠశాలలో అపరిశుభ్రత
- ఇరుకు గదుల్లోనే పాఠాలు
- వంట గదిలేక తీవ్ర ఇబ్బందులు
- వర్షం కురిస్తే వంట బంద్..
- ఇబ్బందులు పడుతున్న ఖేడ్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

నారాయణఖేడ్ పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు సమస్యల వలయంలో సతమతం అవుతున్నారు. ముఖ్యంగా పాఠశాలలో స్కావెంజర్స్ లేక అపరిశుభ్రంగా ఉండడంతో.. అనారోగ్యాలకు గురవుతున్నారు. ఇరుకు గదుల్లోనే తరగతులు జరుగుతుండడం గమనార్హం. మధ్యాహ్న భోజనానికి సంబంధించి వంట గది లేకపోవడంతో నానాఅవస్థలు పడాల్సి వస్తోంది. ఒకవేళ వర్షం కురిస్తే.. ఆరోజు వంట బంద్ చేయాల్సిన దుస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. విద్యార్థులకు స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యాబోధన అందేలా సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.


స్కావెంజర్స్ లేకపోవడంతో పారిశుధ్యం దుస్థితి..

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ఖేడ్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 223 మంది బాలికలు, 497 మంది బాలురు మొత్తంగా 720 మంది విద్యార్థులు ఉన్నారు. వారందరికీ కేవలం 14 గదులు మాత్రమే ఉన్నాయి. ఒక్కో తరగతి గదిలో 40 మంది మాత్రమే కూర్చోగలరు. ఈ లెక్కన ప్రస్తుతమున్న తరగతి గదుల ప్రకారం.. 560 మంది విద్యార్థులు మాత్రమే తరగతి గదుల్లో కూర్చోగలరు. కానీ 150కి పైచిలుకు విద్యార్థులు ఆ తరగతి గదుల్లోనే ఇరుకుగా కూర్చోవాల్సి వస్తోంది. దాంతో విద్యార్థులు స్వేచ్ఛగా పాఠాలు వినలేకపోతున్నారు. బాలికలకు ఆరు బ్లాకులు ఉండాల్సింది.. కేవలం రెండు బ్లాకులు మాత్రమే ఉన్నాయి. అంతేకాకుండా టాయిలెట్స్ లేకపోవడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. అలాగే వంట గది లేక పోవడంతో రేకుల కింద వంటలు చేయడంతో అనేక రకా ల ఇబ్బందులు వస్తున్నాయి. వర్షం, గాలి దుమారం లాంటివి వస్తే ఆ రోజు వంట బంద్ చేయాల్సిన దుస్థితి ఏర్పడు తుంది. వంట గదులు, డైనింగ్‌హాలు, వెయిటింగ్ హాలు, ల్యాబ్‌లు, లైబ్రరీ, డిజిటల్ క్లాసులు ఇలా అనేక రకాల సమస్యలు పాఠశాలను వెంటాడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.


శిథిలావస్థలో ఉన్న ఈ రేకులషెడ్డే వంటగది..

బడ్జెట్‌లో విద్యకు వాటా పెంచాలి



విద్యారంగ సమస్యలు పరిష్కారం కావాలంటే బడ్జెట్‌లో అధిక వాటా ఇవ్వాలి. ఇరకు గదుల్లో, టాయిలెట్స్ లేకుండా పాఠశాలలు నడవడం దారుణం. స్కావెంజర్స్ లేకపోవడంతో పాఠశాల అపరిశుభ్రంగా మారి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే స్కావెంజర్స్‌ను నియమించాలి. సమస్యల పరిష్కారానికి పాఠశాలకు ఐదు కోట్లు కేటాయించాలి.

-సతీష్, ఎస్ఎఫ్ఐ నాయకులు

ఎమ్మెల్యేకు ప్రతిపాదనలు ఇచ్చాం



25 గదులకు ప్రతిపాదనలను స్థానిక ఎమ్మెల్యేకు ఇచ్చాం. ఆయన సానుకూలంగా స్పందించారు. సీఎస్ఆర్ ఫండ్ కింద నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశాం. కేటాయిస్తామని చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద విద్యార్థులకు డ్యూయల్ డెస్కులు వచ్చాయి. అలాగే ఆరు డిజిటల్ క్లాస్ రూమ్‌లు నిర్వహిస్తున్నాం.

- మన్మథ కిషోర్, ప్రధానోపాధ్యాయులు

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
మెదక్
సోమవారం 05 ఆగస్టు 2024 www.navatelangana.com

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహించారు. చేగుంట లయన్స్ సభ్యులందరు ఒకచోట కలుసుకొని, ఒకరికొకరు హ్యాపీ ఫ్రెండ్ షిప్ డే చెప్పుకుంటూ ఫ్రెండ్ షిప్ బ్యాండ్‌లను కట్టుకున్నారు. లయన్స్ సభ్యులు పాస్ట్ ప్రెసిడెంట్ స్వర్గం సిద్ధిరాములు మాట్లాడుతూ గత 27 ఏళ్లుగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందరం ఒకచోటుకు చేరుకొని ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ స్నేహితుల బ్యాండ్‌ను కట్టుకుంటామని, స్నేహానికన్నా మిన్న లోకాన ఏది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్ పర్సన్స్ ద్యావ లింగమూర్తి, ఆకుల సుఖేందర్, క్లబ్ సెక్రెటరీ రాజనకు రామచంద్రం, ట్రెజరర్ న్యాలపల్లి సతీష్, పాస్ట్ ప్రెసిడెంట్లు వర్గంటి నాగరాజు, స్వర్గం సిద్ధిరాములు, దాసోజు వీరబ్రహ్మం, చౌడం నర్సింలు, గార్ధస్ మనోహర్ రావు, ఆకుల సంజీవ్, పులబోయిన నాగరాజు, శంబుని శ్రీనివాస్, బోగ రాజు, సూర్యప్రకాష్, గొట్టాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు



నవతెలంగాణ-నిజాంపేట

హైదారాబాద్ మొదటి జాతీయస్థాయి సుబ్బు షోటోకాన్ కరాటే అకాడమి వారు కీర్తి శేషులు కంటోన్మెంట్ సాయన్న జ్ఞాపకార్థం నిర్వహించిన కరాటే పోటీల్లో మండల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ కరాటే పోటీలలో దాదాపు 3000 మంది విద్యార్థులు పాల్గొనగా నిజాంపేట్ మండలం నుంచి 24 మంది విద్యార్థులు పాల్గొన్నారు అందులో వయస్సు బరువు విభాగాల్లో విద్యార్థులు ప్రతి ఒక్కరూ బంగారు పతకాన్ని సాధించారు. దీనికి కృషిచేసిన కరాటే మాస్టర్ బ్లాక్ బెల్టు సంపత్ కుమార్‌ని గ్రాండ్ మాస్టర్ రొయ్యల హరిప్రసాద్, నిజాంపేట్ ప్రజలు అధికారులు ప్రశంసించారు.

వికలాంగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

- వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు పాండు



నవతెలంగాణ-నిజాంపేట

వికలాంగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు పాండు డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కమిటీ పిలుపు మేరకు వికలాంగుల సమస్యలపై ఈనెల 7వ తేదిన మెదక్ జిల్లా కేంద్రంలో వికలాంగుల సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు కళ్ళ జంగయ్య, రాంబాబు, సుజాత సూర్యవంశీ విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాలకు చెందిన వికలాంగులు ప్రతి ఒక్కరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. వికలాంగులకు పెన్షన్ రూ.4000 నుంచి రూ.6000 వరకు పెంచుతానని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తమకు వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల పెన్షన్‌పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని ఆగస్టు నెల నుంచి పెన్షన్ ఇవ్వాలని, లేని యెడల ఈ నెల 28న హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. వికలాంగులను కించపరిచే విధంగా మాట్లాడిన ఐఏఎస్ అధికారిస్మిత సబర్వాల్ వికలాంగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుమార్ మాట్లాడుతూ మెదక్ పట్టణంలో జరిగే వికలాంగుల సభ విజయవంతం చేయాలన్నారు. వికలాంగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల జిల్లా ఉపాధ్యక్షులు సందిగొల్ల భూమయ్య, రామాయంపేట అధ్యక్షులు పాతూరి శీను, నిజాంపేట అధ్యక్షులు రాచకొండ నర్సింలు, ఉపాధ్యక్షులు కొమ్మాట రామస్వామి, వికలాంగులు శంకర్, నాగరాజు, అక్బర్, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

పుట్ల యేసుకు సన్మానం



నవ తెలంగాణ - సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడుగా పుట్ల యేసు నియామకం అయిన సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అన్నదమ్ములుగా కలిసిమెలిసి ఉండాలి

- స్నేహితుల రోజు సందర్భంగా వేడుకలు



నవతెలంగాణ-మనోహరాబాద్

ప్రతి ఒక్కరూ స్నేహితులు అన్న తమ్ముళ్లలాగా కలిసిమెలిసి ఉండాలని ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణు కుమార్ తెలిపారు. స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణు కుమార్ ఆధ్వర్యంలో మనోహరాబాద్ మండలంలో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహితులకు శాలువాలు కప్పి సన్మానిస్తూ ప్రతి ఒక్కరూ స్నేహానికి మించి ఏది లేదని ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గౌతొజిగూడ గ్రామ నాయకులు, గ్రామస్తులు, స్నేహితులు పాల్గొన్నారు

గౌడ కులస్తులు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి


మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్



నవతెలంగాణ-నార్సింగి

మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోని ఎల్.ఎన్.సీ.టీ యూనివర్సిటీ ప్రాంగణంలో ఆగష్టు 3,4 న జరిగిన గౌడ జాతీయ సమ్మేళనం ముగింపు సందర్భంగా మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రికి ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో గౌడ, శెట్టి బలిజ, ఈడిగ, శ్రీ శయన, కల్వారి, నాడర్, జైస్వాల్, కళాల్, కళార్, ఏజ్వ , గుప్తా, అహుల్ వాళ్య , వివిధ పేర్లతో పిలవబడే గౌడ సామజిక వర్గం మధ్యప్రదేశ్ భోపాల్‌లో ఐక్యం కావడం శుభపరిణామం, గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో జై నారాయణ్ చౌకో , ఏంఎస్ రాయి, భోపాల్ నగర మేయర్ మాలతి, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ధి రాములు గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజ్ గౌడ్, జాతీయ కోశాధికారి ఏపీ బాలేషం గౌడ్, జాతీయ అధికార ప్రతినిధి బాలసాని సురేష్ గౌడ్, జాతీయ ఉపాధ్యక్షుడు ముత్యం నర్సింలు గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర నాయకుడు పచ్చిమడ్ల స్వామి గౌడ్, కొండగొని రవీందర్ గౌడ్, మంద రామారావు గౌడ్ లతో పాటు 22 రాష్ట్రాల గౌడ ప్రతినిధులు, మహిళ లు, మేధావులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం వితరణ



నవతెలంగాణ - దుబ్బాక రూరల్

అక్బర్ పేట్ భూంపల్లి మండల పరిధిలోని పోతరెడ్డిపేట గ్రామానికి చెందిన గుండెల బాలవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు బ్యాగరి నవీన్, బోయిని పరశురాములు ,తదితరులు పాల్గొన్నారు.

ఈ రోడ్డును బాగు చేయండి సారూ..

- గుంతల మయంగా మారిన రోడ్డు
- రెండు గ్రామాల ప్రజలకు తప్పని తిప్పలు
- ప్రమాదాల బారిన పడుతున్న ద్విచక్రవాహనదారులు
- వర్షంపడితే చాలు నీటితో నిండి కనిపించని రోడ్డు
- రోడ్డుపై నాట్లు వేస్తూ ప్రజల నిరసన
- పరిశ్రమలకు వెళ్తున్న భారీ వాహనాలు
- గుంతల రోడ్డుకావడంతో స్కూల్ బస్సులు కూడా రాని వైనం
- రెండు గ్రామాల విద్యార్థులు స్కూలుకు డుమ్మాలు
- మాజీ సీఎం కేసీఆర్ నియోజక వర్గంలో రోడ్లు దుస్థితి





నవతెలంగాణ-మనోహరాబాద్

రద్దీగా ఉండే రోడ్డు పూర్తిగా చెడిపోయి గుంతలమయంగా మారడంతో రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షం పడిందంటే చాలు ఆ రోడ్డు గుండా వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు. గుంతలలో నీరు నిలిచి గుంతలు కనిపించక ప్రమాదాలబారిన పడుతున్నారు. పెద్దపెద్ద పరిశ్రమలు, మరో కంకర మిషన్ ఉండడంతో పెద్ద ఎత్తున భారీ వాహనాలు వెళుతుంటాయి. అయినా ఎవరు ఆ రోడ్డు వైపు చూడరు. ప్రతి నిత్యం వందల సంఖ్యలో భారీ వాహనాలు వెళుతుండడంతో రోడ్డు పూర్తిగా ధ్వంసమైపోయింది. ఆ రోడ్డు మార్గం గుండానే రెండు గ్రామాలు డిల్లాయి, కూచారం తాండాలు ఉంటాయి. ఆ రెండు గ్రామాలకు స్కూలు బస్సులు రాకపోవడంతో విద్యార్థులు స్కూలుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇదెక్కడో కాదండి రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన మాజీ సీఎం కేసీఆర్ నియోజక వర్గంలోని మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామ పంచాయతీ పరిధిలోనిదే ఈ దుస్తితి. మనోహరాబాద్ మండలం మేజర్ గ్రామపంచాయతీ కాళ్ళాకల్ నుంచి కూచారం పంచాయతీ పరిధిలోని డిల్లాయి, కూచారం తాండాలకు వెళ్లే మార్గం దుర్భరంగా తయారైంది. ఆ రోడ్డు మార్గంలోనే ఒక పేపర్ పరిశ్రమ, మరో కంకర మిషన్‌తో పాటు అధిక సంఖ్యలో పరిశ్రమలు ఉన్నాయి. దాంతో ఆ రోడ్డు మార్గం గుండా పెద్ద ఎత్తున భారీ వాహనాలు వెలుతుంటాయి. ప్రతినిత్యం వందల సంఖ్యలో భారీ వాహనాలు వెళుతుండడంతో రోడ్డు పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారిపోయింది. ఆ రోడ్డు మార్గంలో పరిశ్రమల కార్మికులు, గ్రామాల ప్రజలు వెళ్లాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుంది. చిన్నపాటి వర్షం పడిందంటే చాలు గుంతలలో నీరు నిలిచిపోయి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ద్విచక్రవాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఆ రోడ్డు మార్గంలో ఉన్న డిల్లాయి, కూచారం తాండా వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ గ్రామాలకు గతంలో మూడు స్కూలు బస్సులు రావడంతో విద్యార్థులు స్కూలుకు వెళ్లేవారు. కానీ రోడ్డు గుంతల మయంగా మారడంతో వచ్చే స్కూలు బస్సులు రాకుండాపోయాయి. దాంతో ఆ రెండు గ్రామాల విద్యార్థులు స్కూలుకు డుమ్మాలు కొట్టి చదువు మానేసే పరిస్థితి నెలకొంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మాలోతు మాంగ్యానాయక్ మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావ్ దృష్టికి తీసుకెళ్లడంతో రోడ్డును మంజూరు చేస్తున్నట్టు చెప్పినప్పటికి ఆ పనులు మాత్రం ప్రారంభంకాలేదు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో రోడ్డుపై వెళుతున్న ద్విచక్రవాహన దారులు ప్రమాదాలకు గురయ్యారు. దాంతో ప్రజలు రోడ్డుపై నాట్లు వేస్తూ నిరసన వ్యక్తం చేసి ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా రోడ్డును మంజూరు చేసి ప్రజల ఇబ్బందులు తీర్చాలని రెండు గ్రామాల ప్రజలతో పాటు వివిధ పరిశ్రమల కార్మికులు, యాజమానులు కోరుతున్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేట మంజీరా గార్డెన్స్‌లో ఆదివారం 1992-93 సం. పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుని మరణించిన విద్యార్థిని, విద్యార్థులకు, పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు 2 ని.మౌనం పాటించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అప్పటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అలారం గంటను పాఠశాల ప్రధానోపాధ్యా యులు నాగరాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు కోటయ్య, జనార్దన్, బిచ్చయ్య, ప్రభాకర్, జనార్దన్, నందగోపాల్, జగ్గారెడ్డి, సత్తయ్య, విట్టల్, పూర్వ విద్యార్థులు సింగారపు సత్యనారాయణ గుప్తా, చీనూరి కుమార్ గుప్తా,వెంకట రమణ గౌడ్,మదిరే ప్రసాద్ గుప్తా,మదిరే ప్రసాద్, పోల శ్రీనివాస్, కొడపాక యాదగిరి, అచుకట్ల రమేష్, వంజరి సురేష్, గడీలశేష శయనా రెడ్డి, మన్నెం, రాజ్ కుమార్, సాయిబాబా, ప్రభులింగం, రామకృష్ణ, శ్రీనివాస్, కోవూరు సంతోష్ కుమార్, మసూద్, నుసురత్, మునువర్ శోభారాణి, మమత, సంతోష్ కుమార్,లావణ్య రూప, మంజుల, బట్టు శ్రీధర్ రాజు, బాలప్ప, సుధాకర్, గోపాల్ గౌడ్, కేవుల, అజీమోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో 1987-88 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలో బాలాజీ గార్డెన్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 37 సంవత్సరాల తర్వాత ఒకే స్టేజిపై కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు స్పష్టం చేశారు. ఒక్కొక్కరు ఒక్కొక్క తరహా సంస్థల్లో ఉద్యోగాలు చేస్తూ సాదకబాధకాలను ఆప్యాయతంగా చెప్పుకుంటూ మురిసిపోయారు. చిన్ననాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వెల్దుర్తి మండలంలో అప్పటి రోజులకు ఇప్పటి రోజులు చాలా తేడా కనిపి స్తున్నాయన్నారు. మునుముందు ఎవరి స్తోమతను బట్టి వారు ఆర్థిక సహాయ సహకారాలు అందిపుచ్చుకుందామన్నారు. అప్పట్లో విద్యా బోధనలు చేసిన ఉపాధ్యాయులు కిష్టారెడ్డి, ప్రభాకర్ మరికొందరికి శాలువాలతో సన్మానించి మెమోంటోలను బహుకరించారు. ఉపాధ్యాయుల ఆశీర్వాదం పొందారు. ఎంత ఎదిగిన ఉపాధ్యాయుల ముందు చిన్నపిల్లల్లాగా ఆప్యాయతంగా మాట్లాడడం అందరిని ఆకట్టుకుంది. అనంతరం స్వీట్లు పంచి పెట్టుకుని కలిసి భోజనాలు చేశారు



సైబర్ కాల్స్‌తో జాగ్రత్త

- తూప్రాన్ సీఐ



నవతెలంగాణ-తూప్రాన్

సైబర్ ఫోన్ కాల్స్‌తో డబ్బులు పోగొట్టుకోవద్దని తూప్రాన్ సీఐ రంగక్రిష్ణ ప్రజలకు సూచించారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రేడింగ్ చేయడం ద్వారా రూ.17 వేలు పెడితే రూ.30 వేలు వస్తాయని, మళ్లీ రూ.50 వేలు వస్తాయని ఆశ చూపి సైబర్ నేరగాళ్లు సామాన్యులను మోసం చేస్తున్నారని తెలిపారు. రెట్టింపు డబ్బులు వస్తాయని ఆశతో సామాన్య ప్రజలు వారు చెప్పిన విధంగా చేయడంతో ఉన్న డబ్బులు పోగొట్టుకోవడంతో పాటు అప్పుల పాలవుతున్నారన్నారు. సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తూ ప్రజల నుంచి డబ్బులు కొల్లగొడుతున్నారన్నారు. సైబర్ ఫోన్ కాల్స్ వస్తే ఎత్తవద్దని, ఓటీపీ, పాస్వర్డ్, ఏపీకే ఫైల్స్, ఇతర ఆన్లైన్ లింకులు ఓపెన్ చేయొద్దని ప్రజలకు సూచించారు. ఆన్లైన్ ద్వారా లోన్లు ఇస్తామని ఎవరైనా ఫోన్ చేస్తే కూడా సమాధానం ఇవ్వవద్దన్నారు. ఇకపై నుంచి సైబర్ నేరగాళ్లతో,సైబర్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

వాహనదారులు నియమాలను పాటించాలి

- ఎస్ఐ అహ్మద్



నవతెలంగాణ-నార్సింగి

స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దిన్ సిబ్బందితో ఆదివారం జాతీయ రహదారి 44పై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న ఇరువురిపై కేసు నమోదు చేసి ఒక ద్విచక్ర వాహనం, ఒక కారును జప్తు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ అహ్మద్ మాట్లాడుతూ వాహనాల పై ప్రయాణం చేస్తున్నప్పుడు రోడ్డు నియమాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రాణం విలువైనదని, మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై కుటుంబీకులకు ఇబ్బందుల పాలు చేయొద్దన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారు నడిపే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలన్నారు. పరిమిత వేగంతోనే వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే, నియమాలను ఉల్లంఘిస్తే నూతన చట్టం భారతీయ న్యాయ సంహిత ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దిన్ హెచ్చరించారు.

అసంపూర్తి ప్రెస్ క్లబ్ భవనం పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతాం

- జర్నలిస్టుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తా
- ఎమ్మెల్యే సహకారంతో ఇళ్ల పట్టాలు ఇప్పిస్తా
- జర్నలిస్టుల కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం
- మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతి నరేష్ గౌడ్





నవతెలంగాణ-మెదక్ టౌన్

జర్నలిస్టుల నమ్మకాన్ని వమ్ముచేయకుండా పని చేస్తానని మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దొంతి నరేష్ గౌడ్ స్పష్టం చేశారు. ఆదివారం మెదక్ పట్టణంలోని టీఎన్జీఓ భవన్‌లో మెదక్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ గౌడ్ మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ సహకారంతో జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు, అసలే రాని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు త్వరలోనే ఇప్పిస్తామన్నారు. ఎప్పటికప్పుడు జర్నలిస్టుల సమస్యలను ఎమ్మెల్యేకు వివరిస్తున్నామని, ఆయన సానుకూలంగా ఉన్నారన్నారు. అసంపూర్తిగా ఉన్న ప్రెస్ క్లబ్ భవనానికి మరిన్ని నిధులు కావాల్సి ఉందని, నిధులు మంజూరు చేయించి పూర్తి చేయిస్తానన్నారు. పిల్లికోటల్‌లోని జర్నలిస్టు కాలనీలో అనేక సమస్యలున్నాయని, వాటిలో ఒక్కొక్కటిగా పరిష్క రించుకుందామని తెలిపారు. నీళ్ల కోసం మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా బోర్లు వేసేలా కృషి చేస్తామన్నారు. త్వరలోనే ఎమ్మెల్యేను ప్రెస్ క్లబ్ పక్షాన అందరం కలిసి సమస్యలు వివరిద్దామన్నారు. ప్రయివేట్ స్కూల్స్‌లో ఫీజు రాయితీ, ప్రయివేట్ హాస్పిటల్స్‌లో వైద్యం రాయితీపై ఆయా సంఘాలతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం ప్రెస్‌క్లబ్ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రెస్‌క్లబ్ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఏండ్ల తరబడి పేరుకుపోయిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్‌లోని సభ్యులకు సభ్యత్వం రెన్యూవల్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ప్రసాద్, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కామాటి కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహ చారి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రియాజ్ కోశాధికారి సంగమేశ్వర్ నాయకులు ఫారూఖ్, రాజశేఖర్, గోపాల్ గౌడ్, సురేందర్ రెడ్డి, రాజా గౌడ్, వికాస్, భువనగిరి చంద్ర శేఖర్, చింతల రమేష్, రహమద్, లక్ష్మణ్, రామకృష్ణ, లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్, శ్రీకాంత్, కృష్ణమూర్తి, ముప్వ నవీన్, ఆంజనేయులు, ఫస్సి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రంలో బుడగ జంగాల కాలనీలో విభూతి రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మర ణించారు. ఈ విషయం తెలుసుకున్న చేగుంట పీఏసీఎస్ సొసైటీ డైరెక్టర్ అయిత రఘు రాములు ఆదివారం స్టేషన్ రోడ్ బుడగ జంగాల కాలనీలో బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర యాదగిరి, గోపాల్, బక్క దశరథ, తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు అనుకూలంగా రావడంతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కృషి ఎంతో ఉందని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింతల రాములు కొనియాడారు, ఆదివారం మండలం పరిధిలోని ఫరీద్‌పూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చింతల రాములు మాట్లాడుతూ మాదిగల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాలుగా పోరాటం చేశారన్నారు. ఆయన పోరాట ఫలితమే ఏడుగురు జడ్జిలు సుప్రీంకోర్టులో ఏబీసీడీ వర్గీకరణ న్యాయబద్ధమైందని, రాష్ట్రాలు చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ ఎంతోమంది ప్రాణాలను అర్పించి నిరంతరం అలు పెరగని పోరాటం చేసిందన్నారు. ఈ విజయం మాదిగల అమరవీరులకు అంకితమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఇతర సంఘాల నాయకులు గట్టు రాములు, కొండని వెంకట్, గట్టు సురేష్, చింతల వెంకట్, గట్టు శంకర్, గట్టు శ్రీకాంత్, బీసీ నాయకులు మాల సోదరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- కౌడిపల్లి

మండల కేంద్రంలో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ జిల్లా మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. కౌడిపల్లి మండల కేంద్రంలో నర్సాపూర్ మెదక్ జాతీయ 765 డి రహదారిపై ఆదివారం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి రవి మాట్లాడుతూ మూడు దశాబ్దాల సుదీర్ఘ పోరాటం ఫలించిందన్నారు. మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్,కౌడిపల్లి మండల శాఖ తరపున మందకృష్ణ మాదిగకు రుణపడి ఉంటామన్నారు. మాదిగ అలాగే మాదిగ ఉపకులాల రిజర్వేషన్‌లకు సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ప్రకటన శుభ పరిణామం తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పి కృష్ణ మాదిగ, ఉపాధ్యక్షులు రామనుల్ల సామెల్ మాదిగ, కార్యదర్శి జగ్గంపేట ప్రభాకర్, హరీష్, శ్రీనివాస్ కార్యదర్శి శ్రీకాంత్ మాదిగ, ప్రశాంత్ మాదిగ. సభ్యులు పాల్గొన్నారు





సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విరాళాల సేకరణ



- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చొప్పరి రవికుమార్

నవతెలంగాణ సిద్దిపేటఅర్బన్

ఇటీవల భారీ వర్షాలతో నష్టపోయిన కేరళ రాష్ట్రం వయనాడుకు వరద బాధితులకి చేయూతనందించడానికి సీపీఐ(ఎం) సిద్దిపేట అర్బన్ కమిటీ ఆధ్వర్యంలో నిధి సేకరణ సీపీఐ(ఎం) అర్బన్ మండల కార్యదర్శి చొప్పరి రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో కరుడు భ్రష్టుతో అతి భారీ వర్షాలు కురిసి కేరళ రాష్ట్రంలోని వయనాడు జిల్లాలో కొండ చర్యలు విరిగిపడి వందలాది మంది చనిపోయారు. వారి కుటుంబాలకు చేయూతను అందించడానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిధి సేకరణ చేసి అందించాలని, కుటుంబాలకు భరోసా నింపేందుకు ప్రతి ఒక్కరు చేతనందించాలని షాప్ టు షాపు తిరిగి నిధి సేకరణ చేశారన్నారు. వీటిని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ద్వారా కేరళ రాష్ట్రంలోని వయనాడ్ ప్రాంతానికి చెందిన వరద బాధితులకు ఈ నిధిని అందిస్తామని తెలిపారు. ఈ నిధి కార్యక్రమానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు జాలిగపు శిరీష, అర్బన్ మండల కమిటీ సభ్యుడు కొండం సంజు కుమార్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సిద్దిపేట 4

సోమవారం | 05 ఆగస్టు 2024 | www.navatelangana.com

మొక్కలు నాటడం వల్ల ఎన్నో ఉపయోగాలు



నవ తెలంగాణ - సిద్దిపేట

మొక్కలు నాటడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ఉపయోగాలపై మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో, గాలిలో నాణ్యత పెంచడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు, చిన్నారులు తమ ముఖాలకు ఆక్సిజన్ మాస్కులు పెట్టుకొని ప్రతి ఒక్క వాహనదారునికి అవగాహన కల్పిస్తూ, మొక్కలు పంపిణీ చేశారు. పట్టణ బల్దియా అధ్యక్షురాలు మంజుల, వన్ టౌన్ ఎస్ఐ నర్సింగరావు, కౌన్సిలర్ రవీందర్‌లకు మొక్కలను అందజేసి వాటిని సంరక్షించాలని కోరారు. అనంతరం మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అంటూ నినాదాలు చేశారు. రాబోయే తరాలకు మనమిచ్చే గొప్ప ఆస్తి వృక్షాలే అన్నారు. వినూత్న రీతిలో కార్యక్రమం చేపట్టడం పట్ల పలువురు మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ బృందాన్ని ప్రశంసించారు.

రింగ్ రోడ్డు సర్కిల్ వద్ద బురద కుంటలు

- ప్రయాణికులకు తలకు మించిన భారం
- నిధులు లేవంటున్న అధికారులు
- కేసీఆర్ శాసనసభ నిధులను కేటాయించాలి







నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తి కాకపోవడంతో మిగిలి ఉన్న చోట వర్షాలకు బురదకుంటగా మారింది. ప్రయాణికులకు ప్రయాణం తలకు మించిన భారంగా మారింది. రాత్రి వేళల్లో వెళ్లే ప్రయాణికుల వాహనాలు చాలా మందివి బురదలోనే ఇరుక్కుంటున్నాయని చెప్తున్నారు. రూ.కోట్ల పెట్టి రోడ్డు పూర్తిగా చేయలేని దుస్థితికి దాపరించిందని స్థానికులు మండిపడుతున్నారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ 2014లో బాధ్యత చేపట్టిన అనంతరం గజ్వేల్ పట్టణంలో రింగురోడ్డులు, రేడియల్ రోడ్ల ప్రకటించారు. రూ.240 కోట్లతో 2016లో పనులు ప్రారంభించారు. మున్సిపల్ చుట్టూ 22 కిలోమీటర్ల రోడ్డును నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు నాలుగు లైన్‌గా నిర్మిస్తే రింగురోడ్డుకు తూర్పు భాగంలో రాజీవ్ రహదారికి బైపాస్‌గా ప్రత్యేకంగా 6.4 కిలోమీటర్ల మేర ఆరు లైన్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. రాజీవ్ రహదారిపై హైదరాబాద్ నుంచి కరీంనగర్, కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే వాహనాలు నేరుగా మూడు పై ఓవర్ల మీద వెళ్తున్నాయి. 9 జంక్షన్లు, మూడు పై ఓవర్లతో సర్కిళ్లను ఏర్పాటు చేసి సుందరీకరణ చేశారు. అయితే మధ్యలో రెండు చోట్ల పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా మారిపోయింది.

నిలిచిపోయిన పనులు

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు రెండు చోట్ల పెండింగ్లో పడింది. గజ్వేల్ రైల్వే స్టేషన్ వద్ద దాదాపుగా కిలోమీటరుకు పైగా రోడ్డు నిర్మాణం పెండింగ్లో ఉండగా సంగాపూర్‌లో రోడ్డులోని సిటిజన్ క్లబ్ పాత ఆర్డీఓ కార్యాలయం వద్ద 100 మీటర్ల రోడ్డు నిర్మాణం పెండింగ్లో పడింది. దీంతో పాటు చేగుంట మీదుగా గజ్వేల్‌కు వచ్చే వాహనాలు అటు తూప్రాన్ మీదుగా గజ్వేల్‌కు వచ్చి వాహనాలు గజ్వేల్ పట్టణంలో నుంచి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడది. గజ్వేల్ రింగ్ రోడ్డుకు రెండు వైపులా అనుసంధానం లేకపోవడం వల్ల దాదాపు 20 కిలోమీటర్ల మేర రింగ్ రోడ్డు నిర్మించిన వృధాగా మిగిలిపోయింది. 2014లో గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి కేసీఆర్ నామినేషన్ వేసేందుకు వచ్చారు. అదేరోజు భారీ ట్రాఫిక్‌లో గంటల తరబడి ఇరుక్కుపోయిన కేసీఆర్ గజ్వేల్‌కు రింగురోడ్ ప్రతిపాదన పెట్టారు. నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించిన చివరకు మరో రెండు కిలోమీటర్ల మేరకు పనులు పెండింగ్లో ఉన్నాయి. రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే పట్టణంలో ట్రాఫిక్ సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం అవుతుందని కేసీఆర్ భావించి రింగురోడును వేయించారు. ఉదయం సాయంత్రం వేళల్లో గజ్వేల్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటుంది. పాఠశాలల కళాశాలల బస్సులు రాకపోకలు సాగిస్తుండడంతో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలోనే రింగ్ రోడ్ పూర్తయితే లారీలు, ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు బయట నుంచి వెళ్తాయి. రింగ్ రోడ్డు పూర్తి చేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది.

పదేండ్లు ముఖ్యమంత్రిగా

పదేళ్ళ ముఖ్యమంత్రిగా గజ్వేల్‌కు ప్రాతినిధ్యమైన ఎమ్మెల్యే కేసీఆర్ రింగ్రోడ్ పూర్తి చేయలేదని ప్రస్తుత ప్రభుత్వం గజ్వేల్ నియోజకవర్గంకు నిధులు ఇచ్చే అవకాశం కనిపించడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్‌కు సీఎం ఒకేసారి నాలుగువేల రూ.630 కోట్లు మంజూరు చేయగా గజ్వేల్ స్థానికులు రింగురోడ్డుకు కూడా నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం గజ్వేల్ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉండడంతో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు ఇప్పట్లో పూర్తయ్యే అవకాశాలు కన్పించడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇది ఇలా ఉండగా గజ్వేల్ రింగ్ రోడ్ పై వేసిన తారు సైతం అక్కడక్కడ పగిలిపోయి లేచిపోయిందని ప్రయాణికులు అంటున్నారు. జాలిగామ, గజ్వేల్, సంగాపూర్ వద్ద పనులు పూర్తి చేసినట్లయితే రింగ్ రోడ్డు పూర్తయినట్లు ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టవలసిన అవసరం ఉందని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కేసీఆర్ శాసనసభ నిధులు కేటాయించాలి

గజ్వేల్ ఎమ్మెల్యేగా మూడోసారి గెలిచిన కేసీఆర్ తన శాసనసభ నిధులు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డుకు కేటాయించి పనులు పూర్తి చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. రింగురోడ్డు పూర్తి కావాలంటే సంబంధిత శాఖ అధికారులు నిధులు లేవని చేతులెత్తేస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్‌కు నిధులు ఇచ్చే అవకాశం కనిపించడం లేదు. కేసీఆర్ స్వయంగా గజ్వేల్ రింగ్ రోడ్డుకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉన్నత పాఠశాలకు మైకు సెట్ బహూకరణ



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు, మిత్రులందరు కలసి మైకు సెట్‌ను బహూకరించారు. శనివారం 2003-04 ఏడాది పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.44 వేలు విలువచేసే సౌండ్ సిస్టంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రామస్వామి గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు కలిసి పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులకు ఇలాంటి సౌకర్యాలు కల్పించినందుకు వారికి అభినందనలు తెలిపారు. దాతల సహకారం మరువలేనిదని మరింత ఉత్సాహంతో ముందుకు రావాలని కోరారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దాసరి పెంటయ్య, రాగీరు రాజ్ కుమార్, తోటరాధాకృష్ణ, ఎస్.కృష్ణమాచారి, బొజ్జ చంద్రకాంత్, వి.సంపత్, వి. రవీందర్, వి. సురేందర్, కృష్ణమాచారి, వి.మధుసూధన్, మోహన్ బాబు, జి.బాలమణి, ఎస్.స్వాతి, జి.రమాదేవి, కవిత, రంజిత్, శ్రీనివాస్, మహిపాల్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి



- గజ్వేల్ ఏడీఏ బాబు నాయక్

నవతెలంగాణ-గజ్వేల్

రైతు భీమను అర్హులైన ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ ఏడీఏ బాబు నాయక్ . ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా పాస్బుక్ వచ్చిన రైతులు, గత ఏడాది రైతు బీమా నమోదు చేసుకొనని రైతులు రైతు బీమా కోసం 18 నుంచి 59 ఏళ్ళు నిండి ఉండాలని తెలిపారు. ఆగస్టు 5 లోపు వ్యవసాయ క్లస్టర్‌కు రైతు భీమా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు బీమా దరఖాస్తుకు ప్రభుత్వం ఆగస్టు 4 వరకే ఉంటే మరొక రోజు పెంచిందని గుర్తు చేశారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య బీమా దరఖాస్తు ఫారం, పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు స్వయంగా వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ కలిసి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకున్నా రైతులు మరల దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదన్నారు. రుణమాఫీలో ఎవరైనా రైతులకు రాని యెడల వ్యవసాయ శాఖ సిబ్బంది ఏఈఓలను, ఏఓలను కలిసి తగు సమాచారము తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా రైతులు ప్రస్తుతం వర్షాకాలంలో సంబంధిత వ్యవసాయ పంటల సాగు నమోదును మీ క్లస్టర్ లోని ఏఈఓ వద్ద తప్పకుండా నమోదు చేసుకోవాలని కోరారు. నమోదు చేసుకోకపోతే పంట కొనుగోలు సమయంలో రైతులకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ విషయాన్ని రైతులు గమనించాలని కోరారు. రైతు బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వంటిమామిడి మార్కెట్ నూతన కార్యవర్గ కమిటి ఎన్నిక



నవతెలంగాణ -ములుగు

వంటిమామిడి మార్కెట్ ఏఎంసీ కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటి శనివారం ఎన్నుకోన్నారు. గౌరవ అధ్యక్షులు కె.మల్లాగౌడ్, టి.కుమార్, ఉపాధ్యక్షులు ఏ.శివకుమార్ గౌడ్ , కె.శేఖర్, ప్రధాన కార్యదర్శి బి.రామచంద్రం, సంయుక్త కార్యదర్శి ఎండి.ఖాజాపాష, కోశాధికారి జి.శివప్ప, ప్రచారకార్యదర్శి పి.శంకర్, కార్యవర్గ సభ్యులు జి.స్వామి, జె.మల్లేష్, సిహెచ్.సంజీవరెడ్డి, పి.అశోక్, కె.మల్లేష్ యాదవ్, జి.బుజెందర్ రెడ్డి, కె.కరుణకర్, డి.రాజు ఎ.శ్రీకాంత్, డి.రాజు, జె.జగన్ మోహన్, పి.నర్సిములు గౌడ్, జి. శ్రీనివాస్, వై. ప్రవీణ్.

నేడు ఛలో కలెక్టరేట్ ముట్టడి



- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి

నవ తెలంగాణ - సిద్దిపేట

భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పును వ్యతిరేకిస్తున్నామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ మద్దెల నర్సింలు, నేతలు ఎలక దేవయ్య ర్యాకం శ్రీరాములు, అన్నారు. ఆదివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లోఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల కుల సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న మాల కుల సంఘాలు అన్నీ కలిసి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఏర్పాటు చేశామన్నారు. దానిలో భాగంగా ఈ నెల 5న ఛలో కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. సిద్దిపేట కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో మాలలు, మాల ఉపకులాలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ జంజీరపు ఎల్లేష్, నాయకులుగుడమల సత్తయ్య, వెన్నె రాజు, సానాదుల బాలపోచయ, అల్లిబిల్లి నరసింగరావు, బొమ్మల విజయ్, మండల యాదగిరి, బుట్టి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల సబ్ ఇన్స్పెక్టర్‌గా నీరేష్



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల సబ్ ఇన్స్పెక్టర్‌గా పి.నీరేష్ శనివారం సాయంత్రం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు సబ్ ఇన్స్పెక్టర్‌గా పనిచేసిన ఓడాటి దామోదర్ మర్కుక్‌కు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో కామారెడ్డి జిల్లా పిట్లం సబ్ ఇన్స్పెక్టర్‌గా పనిచేసిన పి.నీరేష్ చేర్యాలకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నీరేష్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

వంటమనిషి పోస్టుకు ధరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండలంలోని నాగసముద్రాల మోడల్ స్కూల్, కళాశాల అమ్మాయిల వసతిగృహంలో వంటమనిషి (మహిళా) పోస్ట్ ఖాళీగా ఉన్నట్టు, దానికి ధరఖాస్తు చేసుకోవలని ఆదివారం ఎంఈవో టీ.దేశిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల మహిళలు ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదిలోగా మండల విద్యావనరుల కేంద్రంలో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దీనికి గాను బయోడేట ఫారంతో పాటు ఆధార్ కార్డు తీసుకురావాలన్నారు. వంట చేయడం అనుభవం ఉన్న మహిళలకు తగిన ప్రాధాన్యత ఇవ్వబడునని ఇట్టి అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-మర్కుక్

గత 30 ఏళ్ల నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ రిజ ర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో పోరాటం చేసి ఎట్టకేలకు సుప్రీంకోర్టు తీర్పుతో విజయం సాధించటంతో ఆదివారం మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలకు, మాదిగ ఉప కులాలకు అందరికీ ఉద్యోగ, విద్యలో సమ న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్వామి, గీసు మల్లేష్, మొండి రమేష్, టి. పరశురాం, బిక్షపతి తదితరులున్నారు.

పేదలకు ఆర్థిక భరోసాగా సీఎం సహాయ నిధి

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం లాంటిదని, దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన పలువురికి మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ శాసన సభ్యులు కేసీఆర్ సంబంధించిన సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సహకారంతో గతంలో అనారోగ్యంతో బాధపడిన వారికి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నిధుల నుంచి మంజూరయ్యాన్నారు. వారికి ఆదివారం చెక్కులు అందజేశామన్నారు. గ్రామానికి చెందిన లబ్ధిదారులు ఎర్ర బానుప్రసాద్‌కు రూ.46,500, దంచెట్టి అనూష్‌కు రూ.28 వేలు, బోగరి మారుతికి రూ.39 వేలు, శనిగారి శివరాజయ్యకు రూ.15 వేలు, పి.శ్రీనివాస్‌కు రూ.39 వేలు, పాల బాల్ నర్సవ్వకు రూ.7 వేలు, బోయిని లావణ్యకు రూ.18 వేలు, అడేపు శ్రీనిజకు రూ.45 వేలు, రామచంద్రంకు రూ.25 వేలు, ఐ అశోక్‌కు రూ.39 వేలు కలిసి మొత్తం రూ.3,01,500లను వారికి అందజేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల చేసిన రుణమాఫీ విషయంలో గందరగోళ పరిస్థితి ఉందన్నారు. వాటిని నివృత్తి చేసి ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇది ప్రజా పాలన కాదు అని, ప్రజా వ్యతిరేక పాలన పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అసెంబ్లీ సాక్షిగా మహిళా శాసనసభ్యులను అవమానించిన హేయమైన చర్య అన్నారు. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మాజీ మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ చడా శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ ,మాజీ కో అప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, సత్యగౌడ్, బీ. స్వామి, టి. అశోక్, ముత్యం గౌడ్, ఎస్, బాలయ్య, రామగౌడ్, బుచ్చిరెడ్డి, రాజ్ కుమార్,రాంరెడ్డి, అమరెందర్ రెడ్డి, డప్పు ప్రశాంత్, కరుణాకర్, గోపాల్ రెడ్డి, ప్రశాంత్, భూపతి, రాములు, ఎం.నరేష్, నాంపల్లి, వెంకట్ గౌడ్, సత్యం, రాజు, లబ్ధిదారుల కుటుంబాలు,తదితరులు పాల్గొన్నారు.

గంజాయి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా చూడాలి

- హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

గ్రామంలో యువకులు గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా, వాటి జోలికి వెళ్లకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ గ్రామాన్ని హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్ సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్ తీర్చవలసిన ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీశారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రజల రక్షణకు సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని సీసీ కెమెరాలు పనిచేయని గ్రామాలలో ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ డిపార్ట్మెంట్‌కు సహకరించాలని సూచించారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా, నాటు సారాయి తయారు చేయవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. బ్యాంకు అధికారులమని రుణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తే ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ పర్సనల్ డాటాను షేర్ చేయవద్దని సూచించారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్ లైన్ నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగితే వెంటనే డయల్ 100 కు కాల్ చేసి తెలుపాలని సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు. ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకు డిపార్ట్మెంట్ ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓబీసీలకు కేటాయించిన బడ్జెట్ చాలా దారుణం

- బీసీ సంఘాల ఆవేదన
- గజ్వేల్ బీసీ సంఘం నాయకులు నర్సింలు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

కేంద్ర బడ్జెట్‌లో ఇతర దేశాలకు సాయంలో భాగంగా ఓబీసీలకు కేటాయించిన బడ్జెట్ చూస్తే చాలా దారుణంగా ఉందని, ఓబీసీలపై వివక్ష చూపినట్లుగా ఉందని గజ్వేల్ బీసీ సంఘం అధ్యక్షులు వల్లపు నర్సింలు అన్నారు. ఆదివారం ఆయన నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న 70 కోట్ల ఓబీసీలకు కేటాయించిన మొత్తం రూ.3.3 వేల కోట్లు అని పేర్కొన్నారు. పరాయి దేశ ప్రజల కన్నా తక్కువైపోయారా ఈ దేశ ఓబీసీలని మండిపడ్డారు. షార్క్ దేశాల కంటే ఓబీసీలకు కేటాయించిన బడ్జెట్ చాలా దారుణంగా ఉందన్నారు. టైగర్ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణన్న పిలుపుమేరకు 6వ, 7వ తేదీల్లో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయలని ప్రతి బీసీల పై బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫ్రంట్ గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జి వి. వెంకట్ చారి, బీసీ ఫ్రంట్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి సలేంద్రి శ్రీనివాస్ యాదవ్, బీసీ ఫ్రంట్ గజ్వేల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, పద్మశాలి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు డాక్టర్ దేశెట్టి యాదగిరి, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు పదవులు

- సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ





నవతెలంగాణ -సిద్దిపేటరూరల్

కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు పదవులు లభిస్తాయని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. ఆదివారం సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ చైర్మెన్ నాగారి ప్రీతం ఆదేశాల మేరకు పూజలు హరికృష్ణ సమక్షంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మెన్ కొమ్ము విజయ కుమార్ ఆధ్వర్యంలో సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామానికి చెందిన కొత్తూరు నరహరి ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మెన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం కొత్తూరు నరహరి మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా వైస్ చైర్మెన్‌గా నియమించినందుకు చాలా సంతోషంగా ఉందని కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు. కాంగ్రెస్ పార్టీ సలహాలు సూచనల మేరకు ఎస్సీ విభాగాన్ని బలోపేతం చేస్తూ సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మీ, డీసీసీ జనరల్ సెక్రటరీ మార్క సతీష్ , రూరల్ మండల్ కిసాన్ సెల్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, సాకి ఆనంద్, దాస్ అంజన్న ,కనకయ్య, తప్పెట శంకర్ , శ్రీశైలం కనకయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా ఉపాధ్యక్షులుగా సిద్దిపేట పట్టణానికి చెందిన పుట్ల యేసు, రూలర్ మండల తోర్నాల నరహరిలను నియమిస్తూ, నియామక పత్రాలను సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరిక్రిష్ణ, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్‌లు అందేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో నియామక పత్రాలు అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పార్టీలో కష్టపడ్డా ప్రతి ఒక్కరికి పదవులు వస్తాయని, అందరు కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. యేసు, నరహరిలు మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాస అంజయ్య, మార్క సతీష్, సాకి ఆనంద్, శ్రీనివాస్ రెడ్డి, కొలిమి బిక్షపతి, ముద్దం లక్ష్మి కవిత, కనకయ్య నల్ల కిషన్ , పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

ఔషధ మొక్కల పంపిణీ ఉత్సవం



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట లోని శ్రీనివాస ధ్యాన మందిరంలో ఆదివారం ఉదయం మూలికల దినోత్సవంలో భాగంగా, ఆచార్య బాలకృష్ణ జన్మదిన సందర్భంగా జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు తోట అశోక్ ఔషధ మొక్కలను పంపిణీ చేశారు. వృక్షాలను రక్షించడం, యోగాను జీవితంలో భాగం చేసుకోవడం వల్లనే సంపూర్ణ ఆరోగ్య సమాజం ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిపించి, కనిపించని కాలుష్యాలు మానవాళిని ముట్టడిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని ఎదుర్కోవడానికి వృక్షాల పెంపకమే శరణ్యం అన్నారు. భావితరాలను రక్షించడానికి భారతీయ సాంప్రదాయ విధానాలను జీవితంలోకి ఆహ్వానించడం అనివార్యమన్నారు. పుట్టినరోజులు, వివాహ దినోత్సవాలలో పాశాత్య సంస్కృతిని అమలు చేయకుండా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం వల్ల వెలకట్టలేని సంతృప్తి, ఆరోగ్యం పొందవచ్చునని చెప్పారు. ఈ సందర్భంగా సేవ్ నేచర్-సేవ్ ఫ్యూచర్, పర్యావరణాన్ని రక్షిద్దాం-ఆరోగ్య సమాజానికి నిర్మిద్దాం మొదలగు నినాదాలు చేయడంతో పాటు మొక్కలను పెంచుతామని, వృక్షాలను రక్షిస్తామని ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రముఖ యోగ గురువు, రాష్ట్ర యోగా అధ్యయన పరిషత్ సభ్యులు తోట సతీష్ మాట్లాడుతూ యోగ విద్యను నేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ సమితి చీఫ్ పాట్రన్ అంజయ్య, బీఎస్టీ ప్రధాన కార్యదర్శి రాములు, ఆర్గనైజింగ్ కార్యదర్శి నరసింహులు, సోషల్ మీడియా ప్రబారి మనోహర్, స్వామి, శ్రీనివాసరెడ్డి, వన సంరక్షకులు జ్ఞానేశ్వర్, యోగ గురువులు తోట సంధ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఈత వనాలతోనే గీత వృత్తిదారులకు జీవనోపాధి



నవతెలంగాణ-తొగుట

గౌడన్నలు ఈత వనాలను పెంచుకుంటేనే గీత కార్మికులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని మిరుదొడ్డి ఎక్సైజ్ ఎస్ఐ ఎన్ సరిత అన్నారు. మండల పరిధిలోని ఎల్. బంజరుపల్లి గ్రామంలో గౌడ్ కుల సభ్యులు, ఎక్సైజ్ సిబ్బందితో కలిసి ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజు రోజుకు ఈత, తాటి వణాల నశించి పోవడంతో గీతా కార్మికులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి కల్లు అందుబాటులో లేక పోవడంతో ప్రజలు అధిక డబ్బులు చెల్లించి మద్యం తాగి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని అన్నారు. దానితో పాటు ఈత వనాల పెంచటంతో ప్రజలకి శ్రేష్ఠమైన కల్లు దొరుకుతుందని తెలిపారు. ఈత వనాలతో పాటు తాటి, ఖర్జూర వనాల పెంచుటకు గౌడ్ కుల సభ్యులు తోడ్పడాలని అని పేర్కొన్నారు. ఈత వనాలను పెంచేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందిని అభిప్రా యం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లింగాపూర్, ఎల్. బంజరుపల్లి టీసీఎస్ ప్రెసిడెంట్ అల్వాల కృష్ణ గౌడ్, ఎక్సైజ్ సిబ్బంది రామరాజు, షాబుద్ధిన్, రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మాటలతో మభ్యపెడుతున్న ప్రభుత్వం

- తపస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనాకర్ రెడ్డి



నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రభుత్వం ఏర్పడి పది నెలలు అవుతున్న ఇప్పటివరకు మాటలతో మభ్యపెడుతోంది తప్ప చేతుల్లో పనితనం చూపెట్టడం లేదని, ఒక్క డీఏ కూడా ప్రకటించడం లేదని తపస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనాకర్ రెడ్డి అన్నారు. స్థానిక శిశు మందిర్‌లో జిల్లా అధ్యక్షులు ఊడెం రఘు వర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభ్యత్వ అభియాన్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం వెంటనే చేతల్లోకి దిగి పెండింగ్లో ఉన్న డీఏలు అన్నింటిని చెల్లించాలని కోరారు. పీఆర్సీ ఇవ్వడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లను నిర్వహించినందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. అదేవిధంగా మిగతా సమస్యలు పరిష్కారానికి కూడా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నిటిని వెంటనే చెల్లించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు ఏవి కూడా ఆస్పత్రులు అంగీకరించడం లేదని, ఉద్యోగులందరికీ నగదు రహిత వైద్యం అందించాలని కోరారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభినందన సభలో ఉపాధ్యాయులకు సంతృప్తికరమైన ప్రకటన లేకపోవడం శోచనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వైవి శశి కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు లింగమూర్తి, వేణుగోపాల్, లోకేష్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు వెంకట్ రామ్ రెడ్డి, జైపాల్ యాదవ్, రాములు, మల్లేశం, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

న్యూ హైస్కూల్లో ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-సిద్దిపేట

చిన్ననాడు చదువుకున్న మిత్రు ల ందరు ఒక దగ్గర చేరి తాము చదివిన గౌర్నమెంట్ న్యూ హై స్కూల్ లో (2003-04) విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిం చుకు న్నారు. చదువుకున్న పాఠశాలలో జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గురువు లు చెప్పిన మంచి విషయాలను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా మిత్రులందరికీ ఒక దగ్గర చేరడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. గురువుల బోధనలు భవిష్యత్తుకు దారి అని, వారు చెప్పిన పాఠాలను నేర్చుకోవడం వల్లే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరామని గుర్తుకు చేసుకున్నారు. ఆనందంగా ఆటపాటలతో డీజే డ్యాన్స్‌లతో ఆనందంగా గడిపారు. అనంతరం తమకు చదువు చెప్పిన గురువులను మెమోంటో శాలువా తో ఘనంగా సత్కరించారు. అన్ని బంధాల కన్నా స్నేహబంధం గొప్పదని పాఠశా లలో చదివిన విద్యార్థులతో ఏర్పడిన స్నేహం జీవితాంతం గుర్తుకు ఉంటున్నదని, అలాగే ఒకరినొకరు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంద్రసేనరెడ్డి, పోలీస్ యాదగిరి, ప్రభు, కాటం శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్ ఆనందాచారి, మల్లారెడ్డి విద్యార్థులు ఎస్ రాజు, ఎస్ రాజు, టి రాజు శ్రీధర్, వసంత ,అనూష, ప్రశాంతి, మంజుల, రజిని, పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్‌తో మరో మోసం

- బీఆర్ఎస్ నాయకుడు తిరుపతి ఆరోపణ
- ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని సూచన



నవతెలంగాణ-బెజ్జంకి

ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని పూర్తి స్థాయిలో అమలు చేయకుండా జాబ్ క్యాలెండర్ పేరుతో ఉద్యోగ ఖాళీలు వెల్లడించకుండా మరోమారు నిరుద్యోగులను మోసం చేయడానికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం యత్నిస్తోందని బీఆర్ఎస్ నాయకుడు కనగండ్ల తిరుపతి అదివారం మండల కేంద్రంలో ఆరోపించారు. రెవెన్యూ శాఖలో జూనియర్ అధికారు లను నియమిస్తామని ప్రకటించి జాబ్ క్యాలెండర్ యందు వాటి ఊసే లేకపోవడం విడ్డూరమని తిరుపతి విమర్శించారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీ కోర్టు వెలువరించిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని తిరుపతి కోరారు.

నిరుద్యోగులను మోసం చేసేందుకే రేవంత్ రెడ్డి ప్రయత్నం



నవతెలంగాణ-మర్కూక్

ఉద్యోగాల కల్పన విషయంలో ఏమాత్రం స్పష్టత ఇవ్వకుండా కేవలం నిరుద్యోగులను మోసం చేసేందుకే సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగానే జాబ్ క్యాలెండర్ పేరిట డ్రామాలు ఆడుతున్నారని గంగాపూర్,యూసుఫ్ ఖాన్ పల్లి మాజీ సర్పంచ్ మర్కుక్‌లో విమర్శించారు. ఆదివారం మర్కుక్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులను అనేక విధాలుగా భ్రమల్లో ముంచి, వాడుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని అన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తే తేదీల వారిగా ఉద్యోగుల ఖాళీల వివరాలు ఉండాలి. కానీ ఖాళీ పేజీలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదికాలంలోనే 'రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, గత ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చిన ఉద్యోగాలకు మంజూరి. పత్రాలు ఇవ్వడం తప్ప ఈ ప్రభుత్వం ఎనిమిది నెలల కాలంలో ఏ ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ పూర్తి చేసి కొత్త ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. నిరుద్యోగులను ఆశల పల్లకి ఎక్కించడానికి కోచింగ్ సెంటర్లు, లైబ్రరీల చుట్టూ తిరిగిన కాంగ్రెస్ నేతలు న్యాయమైన హక్కులను కూడా కాలరాస్తూ అరెస్టులు లాఠీ చార్జీలతో నిరుద్యోగుల హక్కులను కాలరాసే ప్రయత్నం చేశారని అన్నారు. అశోక్ నగర్లో, సిటీ సెంట్రల్ లైబ్రరీ దగ్గర తమను విశ్వసిస్తారో లేదో అని రాహుల్ గాంధీని తీసుకొచ్చి మెట్ల మీద కూర్చోబెట్టి మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి, కాంగ్రెస్, అదే విషయాన్ని గుర్తు చేస్తే భరించలేక, అదే నిరుద్యోగులపై ఎదురుదాడులు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్ని ఉద్యోగాలతో నోటిఫికేషన్ ఇస్తున్నారో ఆ తేదీని, పరీక్ష వివరాలను నియామక తేదీలను సవివరంగా ప్రకటించాల్సిన జాబ్ క్యాలెండర్లో వివరాలు ఏమి లేకుండా ప్రకటించిడం నిరుద్యోగ యువతను మభ్యపెట్టడమే అవుతుందని అన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం పోరాడుతున్న నిరుద్యోగులపై లాఠీచార్జీలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని జాబ్ క్యాలెండర్లో ఎన్ని ఉద్యోగాలు కల్పిస్తున్నారో స్పష్టం చేయాలని మాదాసు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఆగ్రహానికి ప్రభుత్వం బలి కాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కెన్నార్ విజయ్ సింగ్ తదితరులున్నారు

రెండు లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణం

- మహాలక్ష్మి పథకంకు విశేష స్పందన
- మెదక్ రీజియన్ మేనేజర్ ప్రభులత.



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టువంటి మహాలక్ష్మి పథకంకు విశేష స్పందన లభిస్తుందని, మెదక్ రీజియన్‌లో 2 లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని ఆర్టీసీ మెదక్ రీజియన్ మేనేజర్ ప్రభులత అన్నారు. ఆదివారం నవతెలంగాణతో మాట్లాడుతూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్, ఆర్టీసీ బలోపేతానికి ఎన్నోరకాల చర్యలుచేపట్టారన్నారు. ప్రయాణికులకు ఇబ్బందులు అవసరాలను దృష్టిలో ఉంచుకొని మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా మన మెదక్ రీజియన్‌కు 10 డీలక్స్, 35 పల్లె వెలుగు, 42 ఎక్స్ ప్రెస్ బస్సులు మొత్తం 87 కొత్త బస్సులు అదనంగా వేశారన్నారు. ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన నుంచి ఇప్పటి వరకు సుమారుగా ఉచిత ప్రయాణాన్ని 3.80 కోట్ల మంది మహిళలు వినియోగించుకోన్నారన్నారు. ఈ మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టకముందు 70 శాతంగా ఉన్న ఆక్యుపెన్సీ రేషియో ఇప్పుడు 98శాతం ఉన్నదన్నారు. పెరిగినటువంటి రద్దీకి అనుగుణంగా ప్రభుత్వం యజమాన్యం ఎన్నో రకాల చర్యలను చేపట్టారన్నారు. డీలక్స్ బస్సులలో ప్రయాణించే మహిళా ప్రయాణికులకు గిఫ్ట్ స్కీం పథకాన్ని సిద్ధిపేట, మెదక్ జహీరాబాద్ డిపోలలో ప్రారంభించారన్నారు. మహాలక్ష్మి పథకాన్ని మరింత సమర్థవంతంగా, విజయవంతం చేయడానికి ప్రభుత్వం నూతన డ్రైవర్లు, శ్రామిక్, సూపర్వైజర్ మొదలగు విభాగంలో 3035 నియామకాలు చేపట్టడానికి చర్యలు చేపడుతుందన్నారు. మెదక్ రీజియన్‌లో వివిధ రకాలైన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇందులో బాగంగా, వనమహోత్సవం కార్యక్రమాన్ని అన్ని డిపోలలో చేపట్టామని, రీజియన్‌లోని ప్రతి ఒక్క సిబ్బందికి ఆరోగ్యపరమైన పరీక్షలు నిర్వహిస్తామన్నారు. సిబ్బంది మెరుగైన ఆరోగ్యం కోసం చర్యలు చేపట్టి, ప్రయాణికులతో మర్యాద పూర్వక ప్రవర్తనను పెంపొందించుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతేకాకుండా సిబ్బందికి శాఖాపరమైన శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కండక్టర్లు డ్రైవర్లకు ఏడీసీ, కంట్రోలర్లుగా పదోన్నతులు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో డిపో డీఎంలు, ఆర్టీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

- బీజేపీ మండల అధ్యక్షులు సురేష్ గౌడ్



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

బీజేపీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ మండల అధ్యక్షులు సురేష్ గౌడ్ అన్నారు. ఆదివారం కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుని ఆదేశాల మేరకు సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కిసాన్ మోర్చా సోషల్ మీడియా కన్వనర్‌గా బైతి తిరుపతిని ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరాలని దీనికి ప్రతి కార్యకర్త కష్టపడాలని సూచించారు. అదేవిధంగా ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలని తెలిపారు.

ఎంఆర్‌సీ భవన నిర్మాణంలో నిర్లక్ష్యం

- బీజేపీ మండల అధ్యక్షులు పొన్నాల బాబు



నవతెలంగాణ -సిద్ధిపేటరూరల్

ఎంఆర్సీ భవన నిర్మాణంలో నిర్లక్ష్యం చూపుతున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోని తొందరగా నిర్మాణం పూర్తి చేయాలని బీజేపీ మండల అధ్యక్షులు పొన్నాల బాబు అన్నారు. ఆదివారం నారాయణరావుపేట మండల కేంద్రంలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఎంఆర్సీ భవనాన్ని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జిల్లెల రమేష్ గౌడ్‌తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రూ.40 లక్షలు నిధుల మంజూరు చేసి ఏడాది గడిచిన నిర్మాణం పూర్తి కాలేదని ప్రశ్నించారు. మాజీ మండల ప్రజా ప్రతినిధులు ఆధిపత్యం పోరు వల్ల చెప్పింది నడవాలని లేదు చెప్పిందే వినాలని కొంతమంది అడ్డు పడడం ద్వారా నిర్మాణం నిలిచిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు అవుతున్న పనులు ఎందుకు ప్రారంభించలేకపోతున్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యమా లేక అధికారుల నిర్లక్ష్యమా గత ప్రభుత్వం లో ఉన్న మండలానికి సంబంధించిన కొంతమంది మాజీ ప్రజా ప్రతినిధులకు భయపడి పూర్తి చేస్తలేరా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అధికారులు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని భవనాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి బింగి పవన్, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు మునిగల స్వామి, బీజేపీ నాయకులు సుధాకర్, రాము, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై మాటను నిలబెట్టుకున్న ప్రధాని



నవతెలంగాణ-మర్కుక్

ప్రధాని మంత్రి నరేంద్ర మోడి ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన మాటను నిలబెట్టి కున్నారని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి జుగురాజ్ రాజందర్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించడంతోనే సుప్రీంకోర్టు తీర్పు వచ్చిందని తెలిపారు. రాష్ట్రాలకు అప్పగిస్తూ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు నివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. మాదిగల చీరకాల కోరిక నేరవేర్చారన్నారు

అడిగేదెవరు..అడ్డుకునేదెవరు..!

- కాసులు కురిపిస్తున్న కలప వ్యాపారం
- పత్తాలేని అటవీ, రెవెన్యూ అధికారులు





నవతెలంగాణ -దుబ్బాక

అటవీ, రెవెన్యూ శాఖ అధికారుల పట్టింపులేని తనం.. వారి నిఘా వైఫల్యం ఆక్రమార్కులకు వరంగా మారుతోంది. దుబ్బాక నియోజకవర్గంలో అటవీ ప్రాంతానికి సమీపంలోని గ్రామాల నుంచి కలప అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. పగలంతా చెట్లు నరికి పొదల్లో నిల్వ చేయడం, రాత్రివేళల్లో ట్రాక్టర్లలో నింపి ఇతర ప్రాంతాలకు తరలించడం షరా మామూలుగా మారింది. రెవెన్యూ అటవీ శాఖ అధికారుల నిఘా లోపం కారణంగా ఈ వ్యాపారం మూడు పూలు ఆరు కాయలు అన్న చందంగా సాగుతూ వ్యాపారస్తులకు కాసులు కురిపిస్తుంది. ప్రతిరోజూ పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో కలప తరలుతోంది. ఓ వైపు గత ప్రభుత్వం 'హరితహారం', ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వన మహోత్సవం, "స్వచ్ఛ దనం-పచ్చదనం" పేరిట ప్రతిష్టాత్మకంగా మొక్కల సంరక్షణకు నడుం బిగిస్తుంటే, మరోవైపు ధనార్జనే ధ్యేయంగా కొందరు వ్యాపారులు చెట్లను నేల కూలుస్తున్నారు.. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరించడంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమార్కుల నుంచి అటవీ, రెవెన్యూ శాఖలకు ప్రతినెలా మామూళ్లు ముడుతున్నట్లుగా స్థానికుల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దుబ్బాక ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఒక రేంజ్ ఆఫీసర్, నలుగురు సెక్షన్ ఆఫీసర్లు, ఐదుగురు బీట్ ఆఫీసర్లు పనిచేస్తున్నారు. నియోజకవర్గంలో అడవి రూపు కోల్పోతుంది. 6,910 హెక్టార్ల విస్తీర్ణం కలిగి ఉన్నా రోజురోజుకు తగ్గిపోతోంది. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారుగా 30కి పైగా గ్రామాల్లో కలప అక్రమ రవాణా కొనసాగుతున్నట్లు సమాచారం. అక్రమార్కులు మహావృక్షాలను సైతం రాత్రికి రాత్రే మాయం చేస్తున్నా ఆ శాఖ అధికారులు మాత్రం మిన్నకుండి పోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దుబ్బాక, మిరుదొడ్డి, అక్బర్ పేట భూంపల్లి, తొగుట, రాయపోల్, దౌల్తాబాద్ మండల కేంద్రాల మీదుగా రాత్రిపూట కలప అక్రమ రవాణా సాగుతున్నట్లు స్థానికులు చెప్తున్నారు. ఇంత జరుగుతున్నా ఈ ఏడాది ప్రారంభం నుంచి గడచిన 7 నెలల్లో దుబ్బాక అటవీ శాఖ రేంజి పరిధిలో కేవలం 18 కేసులు మాత్రమే నమోదు చేసి రూ.1,58,000 లు రికవరీ చేయడం గమనార్హం. అత్యధిక కేసులు దుబ్బాక మండలంలోనే నమోదు కావడం ఈ అక్రమ దందాకు నిదర్శనం.

కొత్త దందాకు తెర

దుబ్బాకలో కలప వ్యాపారులు కొత్త దందాకు తెరలేపారు. తెల్లవారు జామునే ఆటవీ ప్రాంతాలకు వెళ్లి యంత్రాలతో చెట్లను నేలమట్టం చేసి దుంగలుగా మార్చి రహస్య ప్రాంతాల్లో నిల్వ చేస్తారు. అనంతరం ట్రాక్టర్లలో ప్లాస్టిక్ కవర్ కప్పి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. కలప అక్రమ రవాణాకు వినియోగించే వాహనాలకు నెంబర్ ప్లేట్లు కనిపించకుండా జాగ్రత్త పడుతున్నారు. అదే సమయంలో అధికారులు ఎవరొచ్చినా తెలిసేలా రహదారి పక్కన కొందరు వ్యాపారులే గస్తీ తిరుగుతూ కాపలా ఉండటం గమనార్హం. ఇలా దుబ్బాక నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో జరుగుతోంది.

పేరుకే అనుమతి


గ్రామాల్లోని రైతుల పొలాలు, పొలం గట్లపై దశాబ్దాలుగా ఉన్న చెట్లను సైతం వీరు వదలడం లేదు. ఎంత భారీ వృక్షమైనా అనుమతులు లేవనే సాకుతో వారి నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి వేలు, లక్షల్లో సంపాదిస్తున్నారు. రైతులు చెట్లు అమ్మడానికి ఇష్టపడకపోతే మళ్లీ మళ్లీ వారివెంట పడి కొనుగోలు చేస్తున్నారు. ఇదివరకు తీసుకున్న అనుమతులను చూపుతూ కలప రవాణాను కొనసాగిస్తున్నారు.

నిబంధనలు బేఖాతరు

పొలాల గట్లపై ఉన్న చెట్లు అయినా కొట్టాలంటే తప్పక అనుమతి పొందాలి. ఒక్కో చెట్టుకు రూ.500 వరకు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. చెట్టు నరికివేతకు సంబంధించిన ఫోటో, సాక్షుల వివరాలను ఆన్ లైన్‌లో నమోదు చేయాలి. ఒకవేళ చెట్టు చనిపోయి మనుషుల ప్రాణాలకు ప్రమాదకరంగా మారినప్పుడు, లేదా వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగినప్పుడు మాత్రమే కొట్టేందుకు అంగీకారం ఇవ్వాల్సి ఉంటుంది. అటవీ శాఖ నుంచి కూడా ఈ మేరకు ధృవపత్రం పొందాలి. అనంతరం అటవీ శాఖ, గ్రామ రెవెన్యూ అధికారి సమక్షంలో ఆ చెట్టు నరికివేత ప్రక్రియ చేపట్టాల్సి ఉంటుంది. నిబంధనలు ఎవరూ అమలు చేయడం లేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యవసాయేతర భూముల్లో చెట్లను కొట్టడానికి కూడా అనుమతి లేదు. అనుమతి లేకుండా చెట్లు నరికితే అందుకు ఉపయోగించిన పరికరాలు, వాహనాలు, చరాస్తిని సైతం స్వాధీనం చేసుకోవాలన్న నిబంధన ఉంది. ఆ చెట్టు విలువకు 2 రెట్లు తగ్గకుండా 5 రెట్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉన్నా ఎక్కడా జరగడం లేదు. పరిమాణాన్ని బట్టి కట్టెల మిషన్లు, ఇటుక బట్టీలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ట్రాక్టర్ కట్టెలు రూ.10 వేలకు విక్రయిస్తున్నట్లు సమాచారం. ప్రతి రోజూ దుబ్బాక పరిసరాల నుంచి పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో కలపను తరలిస్తున్నారు.

గ్యాస్ ఏజన్సీ దోపిడీ..!

- సిలిండర్ పై నిర్దేశిత రుసుం కంటే అధికంగా వసూళ్లు
- వినియోగదారులకు అదనంగా అంటగడుతున్న గ్యాస్ పైపు
- డెలివరి బాయ్స్ తీరుపై వినియోగదారుల ఆసహనం
- నిత్యం సుమారు రూ.3వేల వరకు ప్రజల నుంచి దోపిడీ
- ఏజన్సీ దోపిడీకి అధికారులు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి



నవతెలంగాణ-బెజ్జంకి

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందరికీ వంట గ్యాస్‌ను అందించి కట్టెల పొయ్యితో ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశ్యంతో ప్రవేశపెట్టిన కార్యక్రమం సరఫరా రూపంలో దళారులకు కాసులు కురిపిస్తోంది. దీంతో ప్రయివేట్ గ్యాస్ ఏజెన్సీల నిలువు దోపిడీకి గ్రామీణ ప్రాంతాల సామాన్య ప్రజలు విలవిలలాడుతున్నారు. రవాణా చార్జీల పేరుతో సిలిండర్ పై రూ.50 నుంచి రూ.60 వరకు అధిక ధరలు వసూళ్లు చేస్తున్నా అధికారులు కనీసం పట్టించుకోవడం లేదనే విమర్శలు తలెత్తుతున్నాయి. గ్యాస్ చమురు సంస్థలు ఏజెన్సీల వారీగా రవాణా చార్జీలు కలుపుకుని మండలంలో రూ.873.5 లకు సిలిండర్ సప్లై చేయాలనే నిబంధనలు ఉన్నా రవాణా చార్జీలు అంటూ గ్యాస్ ఏజెన్సీలు కొత్తరకం దోపిడీకి పాల్పడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. రోజుకో కొత్త ధరతో కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పై ధర పెంచుకుంటూ పోతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నా తామేం తక్కువంటూ ప్రయివేటు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అధిక చార్జీలు వసూళ్లు చేస్తున్నారు. మండలంలో ఉన్న ఏజన్సీ నిర్వాహకులు రవాణా చార్జీల పేరుతో ఇష్టం వచ్చినట్టు అధిక వసూళ్లకు పాల్పడుతున్నారు.

దాచారంలో వెలుగులోకి

గత రెండు రోజుల క్రితం బెజ్జంకి మండలంలోని దాచారం గ్రామంలో ఓ వినియోగదారుడు అధిక వసూళ్లపై నిలదీయడంతో దోపిడీ ఘటన వెలుగులోకి వచ్చింది. దీంతో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల ఆగడాలు మరోసారి బహిర్గతమయ్యాయి. ప్రయివేటు గ్యాస్ ఏజెన్సీల అక్రమంగా వసూళ్ల పర్వం బేషరుతుగా జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు తలెత్తుతున్నాయి.

బేషరుతుగా అదనపు చార్జీలు వసూళ్లు

ఏజెన్సీల పరిధిలో గ్యాస్ బుక్ చేశాక ఆటోలో ఇంటికి గ్యాస్ డెలివరీ చేసే క్రమంలో డెలివరి బాయ్స్ అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శల వెల్లువెత్తున్నాయి. సిలిండర్‌ను డోర్ డెలివరీ చేయాల్సి ఉన్నా బిల్లుకంటే అదనంగా రూ.54 వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వినియోగదారులకు ప్రభుత్వం తమకు అవసరమైన సిలిండర్‌లను బుక్ చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ఏర్పాటు చేసి నిర్దేశిత నెంబర్లను గ్యాస్ బుకింగ్‌కు కేటాయించినప్పటికీ డెలివరీ సమయంలో అధిక డబ్బులు ఇవ్వకుంటే సిలిండర్‌ను వేయడం లేదని, ఇదేంటని ప్రశ్నిస్తే గ్యాస్ గోదాం నుంచి తెచ్చుకోండంటూ సిలిండర్ అందించకుండానే వెళుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

నిబంధనలు బేఖాతారు

గ్యాస్ సిలిండర్‌లను డెలివరీ చేసేప్పుడు అధిక డబ్బులు వసూలు చేయకూడదు. సిలిండర్ ధరతో పాటు గ్యాస్‌బిల్లుపై వచ్చిన డబ్బులు మాత్రమే చెల్లించాలనే నిబంధన ఉన్నా అదనపు వసూళ్లకు పాల్పడుతూ వినియోగదారుడిని దోచుకుంటున్నారు. దీంతో పాటు వినియోగదారుడికి సిలిండర్ సరఫరా చేసే క్రమంలో మరో విధంగా రూ.200 వసూళ్లు చేస్తూ బేషరతుగా గ్యాస్ పైపును అంటగడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల దృష్టికి తీసుకుపోయామని మీరు డబ్బులు ఎందుకు అదనంగా ఇస్తున్నారంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వినియోగదారులు ఆవేదన చెందుతున్నారు. ఒక్కో ఆటో నిర్వాహకుడు రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు ప్రజల వద్ద అధికంగా దోచుకుంటున్నారని సమాచారం. వచ్చిన దోపిడీ డబ్బుల్లో సగం ఏజెన్సీ నిర్వాహకులకు ముట్ట చెప్పడంతోనే వారికి మద్దతుగా నిలుస్తున్నారని తెలుస్తోంది.

దోపిడీకి అడ్డుకట్టపడేనా..?

వినియోగదారుల పరిరక్షణ కోసం తాము ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని చెబుతున్నా అధికారులు మాటలకే పరిమితమవుతున్నారని ప్రజల నుంచి అధిక డబ్బులు వసూళ్లు చేస్తూ ఆర్థికంగా దోపిడీకి గురి చేస్తున్నా గ్యాస్ ఏజెన్సీ, డెలివరి బాయ్స్ దోపిడీకి ఎందుకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారనే వాదనలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. రూ.873.5 నిర్దేశిత ధర కాకుండా రూ.930 వసూళ్లు చేస్తున్న దోపిడీపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అధిక డబ్బులు వసూలు చేస్తున్న డెలివరి బాయ్స్‌తో పాటు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రాజెక్టుల్లో సాగునీరు అంతంతే

- కాల్వల్లో సాగునీరు గల్లంతే








నవతెలంగాణ-గజ్వేల్

ప్రాజెక్టుల్లో సాగునీరు అంతంతగానే కనిపిస్తుంది. రైతులకు సాగునీరు అందిస్తారని రైతులు ఆశపడుతున్న నేపథ్యంలో ప్రాజెక్టులు రెండు నీటిమట్టం పడిపోయే దశలో ఉన్నాయి. గజ్వేల్ నియోజకవర్గంలో కాల్వలను పరిశీలిస్తే ఎండిపోయిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. కాలువలో గడ్డి, ఇసుక పేరుకు పోయింది. కొండపోచమ్మ జలాశయం నుంచి గజ్వేల్‌కు వచ్చే కాలువలు పూర్తిగా ఎండిపోయి కనిపిస్తున్నాయి. జగదేవ్‌పూర్, మర్కుక్, సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్, మేడ్చల్, మల్కాజ్గిరి, యాదాద్రి భువనగిరి జిల్లాల ప్రధాన కాలువలు పూర్తిగా ఎండిపోయి కనిపిస్తున్నాయి. అదేవిధంగా రామాయంపేట, గజ్వేల్, ఉప్పర్ పల్లి, కిష్టాపూర్, తుర్కపల్లి, జగదేవ్పూర్, శంకరంపేట, సంగారెడ్డి కాలువల్లో గడ్డి ఇసుక మేటలు నిలిచి ఉన్నాయి. ఈ ఇసుకమేటలు ఇరిగేషన్ అధికారులకు కనిపించడం లేదా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపోచమ్మ జలాశయం, తొగుట మండలం మల్లన్న సాగర్ జలాశయం పరిస్థితులు అంతంతగానే ఉన్నాయి. అదేవిధంగా రంగనాయక సాగర్ పరిస్థితి కూడా అదే దుస్థితికి చేరుకున్నది. కాళేశ్వరం నుంచి నీళ్లు ఇవ్వకపోవడంతో స్థానికంగా ఉన్న ప్రాజెక్టులో నీటిమట్టం లేకుండా పోయింది. కాల్వల ద్వారా నీటిని విడుదల చేసి ఆయకట్టుకు నీరందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. గత సంవత్సరం కంటే ప్రస్తుత పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. గత సంవత్సరం ఇదే నెలలో కొండపోచమ్మ జలాశయంలో 10 టీఎంసీల నీటిని నిలువ చేయగా ప్రస్తుతం 4.5 టీఎంసీలు మాత్రమే ఉన్నట్లు అధికారుల ద్వారా సమాచారం. అదేవిధంగా మల్లన్న సాగర్‌లో గత సంవత్సరం 18 టీఎంసీల నీటిని నిలువ ఉంచగా ప్రస్తుతం 8.5 టీఎంసీల నీరు నిల్వ ఉంది. అనంతగిరిలో 3.32 టీఎంసీల నీరు నీళ్లు ఉంటే ప్రస్తుతం 0.75 టీఎంసీల నీరు మాత్రమే ఉన్నది. రంగనాయక సాగర్‌లో 2.38 టీఎంసీలకుగాను ప్రస్తుతం 0.67 టీఎంసీలు నీరు నిల్వ ఉంచారు. వర్షాకాలంలో వర్షాలు సైతం అంతంతగానే కురుస్తున్నాయని రైతులు ఆందోళన చెందుతుండగా ప్రభుత్వం మాత్రం నీటి సరఫరా చేసే అవకాశం కనిపించడం లేదు. ప్రాజెక్టుల కింద సిద్దిపేట జిల్లాలో సుమారు లక్షకు పైగా ఎకరాల పంటను సాగు చేస్తున్నారు. ఒక్క గజ్వేల్ నియోజకవర్గంలోనే 60 వేల ఎకరాల పంటలు ప్రాజెక్టుల కింద సాగు చేస్తున్నారు. కొన్నిచోట్ల ఇంకా ప్రాజెక్టుల కింద నీటి అవకాశం ఉన్న రైతులు పంటలు సాగు చేయలేకపోయారు. పంటలు సాగు చేయాలా వద్దా ఉగిసలాటలో ఉన్నారు. పంటల సాగు విస్తీర్ణం కూడా తగ్గే అవకాశం ఉంది. ఇటీవల ముగిసిన శాసనసభ సమావేశాల్లో మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సభ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి లేఖ కూడా రాశారు. ప్రభుత్వం ఇప్పటివరకు దిగి రాలేదు. దీంతో రైతులు సాగునీరు కోసం ఎదురుచూస్తున్నారు. రైతులకు విడుదల చేసే సాగునీటి విషయంలో ప్రభుత్వం రాజకీయాలు పక్కకు పెట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వర్షం వస్తే పండినట్టు



ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేయడం లేదు. వర్షం వస్తే పంట పండినట్టు. లేదా ఎండిపోయినట్టు. ఎకరం వ్యవసాయం ఉండగా అందులో పత్తి విత్తనాలు రెండుసార్లు నాటిన ఇప్పుడిప్పుడే మొలకలెత్తుతున్నాయి. వర్షాలు వెనుకకు తట్టిన పంటలు ఎండిపోయినట్టే. ప్రభుత్వం వెంటనే ప్రాజెక్టు నుంచి కాలువలకు నీరు ఇవ్వాలి.

రైతు శివలింగం. ముట్రాజ్ పల్లి. గజ్వేల్.

వరి నాట్లు వేశాం



వరి నాట్లు వేశాం. బోర్ ఉన్నప్పటికీ నీరు తక్కువయింది. కాలువలో నీరు విడుదల చేస్తే బోరులో నీరు పెరుగుతుంది. గత సంవత్సరంలో నీరు కాలువలో పుష్కలంగా ఉండేది. అప్పుడు బోర్‌తోనే వరి సాగు చేసిన. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ప్రభుత్వం వెంటనే రైతులకు సాగునీరు విడుదల చేయాలి.

రైతు కిష్టయ్య. లింగరాజు పల్లి.

ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు







నవతెలంగాణ-సిద్దిపేట

కులం, మతం, ప్రాంతం అనే భేదం లేకుండా అందరూ సమానంగా పొందేది స్నేహమని సిద్దిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రంగాచారి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ప్రపంచ స్నేహితుల దినోత్సవ వేడుకలు జర్నలిస్టులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టుకొని, మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడారు. జర్నలిస్టులు అందరూ ఇలాగే స్నేహపూర్వకంగా ఉంటూ, కలిసి మెలిసి విధులు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రమణ రావు, గరిపల్లి శ్రీనివాస్, నాయిని సంజీవరెడ్డి, రంగధాంపల్లి శ్రీనివాస్ గౌడ్, షణ్ముఖ రాజు, యాదగిరి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, దయానంద్, నరేశ్, నవీన్, గిరి, సంతు, మహేష్, ఎల్లోహర్ పలువురు పాల్గొన్నారు.

క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లింగ శ్రీనివాస్ మాట్లాడుతూ రక్త సంబంధం కంటే స్నేహబంధం గొప్పదన్నారు. కుచేలుడు పిడికెడు అటుకులు శ్రీకృష్ణునికి ప్రేమతో సమర్పిస్తే అంతులేని సంపద ఇచ్చాడని అన్నారు. స్నేహబంధానికి కట్టుబడి కర్ణుడు ప్రాణాలనర్పించడాని అన్నారు. ఈ సమావేశంలో నందిని భగవాన్ రెడ్డి, చాడ అశోక్ రెడ్డి, శ్రీకాంత్, కల్లెపల్లి శ్రీనివాస్, ముంద్రాతి రమేష్, కోడిత్యాల శివకుమార్, కొత్త శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్

స్నేహమంటే ఇదేరా అందరూ ఒక్కొక్క చోట భార్యాబిడ్డలతో జీవనం గడుపుతున్న స్నేహితులు ఆదివారం స్నేహితుల దినోత్సవ సందర్భంగా కలిసి రావడం అందరూ స్నేహం అంటే ఇదేరా అని చర్చించుకున్నారు. గజ్వేల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1990-94 మధ్యన విద్యాభ్యాసం చేసిన సుమారు 90 మంది పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. స్థానిక ఓ ఫంక్షన్ హాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చుకొని వారి స్థాయిలో స్థిరపడి జీవనం గడుపుతున్నారు. ఒకసారి కలవాలని అనుకున్నప్పుడు వారందరికీ కలిసొచ్చి ంది స్నేహితుల దినోత్సవంతో సంతోషంతో ఉన్నారు. భార్యాబిడ్డలతో ఒకరినొకరు పలకరించుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని రోజంతా గడిపారు. ప్రస్తుతం సాగిస్తున్న జీవనాన్ని ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. కొందరు ప్రభుత్వ ఉద్యోగులుగా, మరికొందరు ప్రయివేటు, ఇంకొందరు వ్యవసాయ రంగాలలో స్థిరపడ్డారని చర్చకు వచ్చింది. ఏది ఏమైనా స్నేహితుల దినోత్సవం రోజు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం ఒక అనుభూతిగా ఉందని చెప్పుకొచ్చారు.

నవతెలంగాణ-గజ్వేల్

జగదేవ్‌పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 1985-90 ఏడాదిల్లో చదువుకున్న చిన్ననాటి మిత్రుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం గజ్వేల్ మండలం రిమ్మనగూడలోని ఒక ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు శశిధర్ శర్మ మాట్లాడుతూ దాదాపు మూడు దశాబ్దాల క్రితం చదువుకున్న మిత్రులం అందరం ఒక చోట కలుసుకుని కష్టసుఖాలు పంచుకున్నమని స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ స్నేహితుల దినోత్సవం రోజున అందరం కలుసుకోవడం సంతోషంగా ఉందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవితా రెడ్డి, వాణి రెడ్డి, పద్మ, మహిపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటేశం, రాజు, హరి ప్రసన్న రెడ్డి, రమేష్, అంజిరెడ్డి, కృష్ణ రెడ్డి, నరసింహా రెడ్డి, పద్మ, సాంబయ్య, మంజుల రెడ్డి, ఈశ్వరయ్య, మహిపాల్ రెడ్డి, కృష్ణ చారి, కాశీనాథ్, కొండల్,ఉమా రాణి, నర్సింలు, ఎల్లయ్య, భాగ్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ- రాయపోల్

జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. దౌల్తాబాద్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు.. దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన పోచమైన నందు (42) చిన్నపాటి చాయ్ హోటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. నందు, కవిత దంపతులకు ఒక కుమారుడు, కూతురు కలరు. నందు శనివారం సాయంత్రం ఇంటికి వచ్చేసరికి పిల్లలు ఇద్దరు ఆరోజు పాఠశాలకు వెళ్లలేదని తెలిసేసరికి ఇద్దరిని కూడా తీవ్రంగా దండించాడు. రాత్రి కుటుంబ సభ్యులందరూ భోజనం చేసిన తర్వాత అనవసరంగా పిల్లలు ఇద్దరిని కొట్టానని బాధపడుతూ రాత్రి 10:00 గంటల సమయంలో తన చాయి హోటల్ కి వెళ్లాడు. ఇంటికి తిరిగి రాలేదు. రాత్రి హోటల్లోనే ఉన్నాడు కావచ్చు అని కుటుంబ సభ్యులు చూడలేదు. ఆదివారం ఉదయం 10:30 గంటల వరకు ఇంటికి తిరిగి రాలేదు. హోటల్ తెరవలేదు. భార్య కవిత వెళ్లి హోటల్ షెటర్ తీసి చూసేసరికి నందు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుక న్నాడు. నందు సోదరులకు, పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలాన్ని వెళ్లి చూసేసరికి నందు మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి సోదరుడు పోచమైన రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్, ప్రేమ్ దీప్ తెలిపారు.